జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

సంపుటి 12 సంచిక 161 విశాఖపట్నం | బుధవారం 24 ఫిబ్రవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



## మార్చి 7 లోగా నాలుగు రాష్ట్రాల ఎన్నికలు : ప్రధాని సంకేతాలు

**న్యూఢిల్లీ, ప్రజాపాలన :** వచ్చే నెల ఏడో తేదీలోగా నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగనున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ సంకేతాలిచ్చారు. అసోంలో నిర్వహించిన ఎన్నికల బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ ఈ మేరకు అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల అసెంబ్లీలకు వచ్చే నెలలో ఎన్నికలు జరుగనున్నాయని చెప్పారు. 2016 ఎన్నికలు కూడా ఇదే మాదిరిగా మార్చి ఏడున ప్రకటించారని, ఇప్పుడు కూడా అదేమాదిరిగా మార్చి ఏడున ప్రకటించే అవకాశాలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. ఈ ఎన్నికలతోపాటే పుదుచ్చేరిలో కూడా ఎన్నికలు జరుగుతాయని ఆయన తెలిపారు. త్వరలో ఎన్నికలు జరుగునున్న అసోంలో నెల రోజుల వ్యవధిలో మోదీ ఇక్కడ పర్యటించడం ఇది మూడోసారి కావడం విశేషం.

గత వారం అసోంలో దాదాపు రూ.9,500 కోట్ల విలువైన రోడ్లు, తాగునీరు, డిజిటల్ కనెక్టివిటీ ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. అనంతరం పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ ప్రాంతంలో నిర్వహించిన 'నిజమైన మార్పు' ర్యాలీకి హాజరైన మోదీ.. అక్కడ పెద్ద ఎత్తున హాజరైన బీజేపీ కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ప్రసంగం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ చేపడుతున్న పరివర్తన్ యాత్రలకు ముగింపుగా కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో వచ్చే నెల తొలి వారంలో భారీ బహిరంగసభ నిర్వహించనున్నారు. ఈ సభలో నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. మరునటిరోజున ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశాలు ఉన్నాయని రాజకీయ నిపుణులు చెప్తున్నారు.

# మా ప్రభుత్వం అన్నిటికీ సిద్ధం

### సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



**తాడేపల్లి, ప్రజాపాలన :** తమ ప్రభుత్వం అన్ని ఎన్నికలకు సిద్ధంగా ఉందని సీఎం జగన్ అన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కేబినెట్ భేటీ నిర్వహించారు. ఆ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేబినెట్ భేటీ తర్వాత పలువురు మంత్రులతో సీఎం జగన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలపై మంత్రులతో సీఎం జగన్ చర్చించారు. అన్ని ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం జగన్ స్పష్టం చేశారు. కుప్పం కోటను బద్దలు కొట్టారంటూ మంత్రి పెద్దిరెడ్డిని ఈ భేటీలో జగన్ ప్రశంసించినట్లు తెలిసింది. ముందు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని కోరుదామని జగన్ అన్నట్లు సమాచారం. వ్యాక్సిన్ త్వరగా ఇవ్వకపోతే మళ్లీ కేసులు పెరిగే అవకాశముందని సీఎం భావిస్తున్నాట్లు తెలుస్తోంది. పంచాయతీ ఎన్నికల్లో చరిత్రలో లేనివిధంగా 80 శాతం ఫలితాలు సాధించామని మంత్రుల వద్ద సీఎం జగన్ హర్షం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలపై హైకోర్టులో భిన్న వాదనలు




**విజయవాడ, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన) :** మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారించిన హైకోర్ట్‌లో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది. పుర ప్రక్రియను కొత్తగా చేపట్టాలని పిటిషనర్ల తరపున న్యాయవాదులు కోరారు. ఆగిన చోటు నుంచి మొదలు పెట్టే అధికారం ఎస్‌ఈసీకి లేదని, నామినేషన్ల దాఖలుకు అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని సీనియర్ న్యాయవాదులు వేదుల వెంకట రమణ, వీరారెడ్డి వాదనలు వినిపించారు. సంవత్సరం క్రితం నిలిచిపోయిన నోటిఫికేషన్‌ను మరలా ఎల పునరుద్ధరిస్తారని పిటిషనర్ల తరపున న్యాయవాదులు ప్రశ్నించారు. కాగా, తాజా నోటిఫికేషన్ ఇవ్వాలంటూ హైకోర్ట్‌లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల ప్రక్రియ ఎక్కడ ఆగిందో అక్కడ్నుంచి ప్రారంభించేలా చట్టంలో, రాజ్యాంగంలో లేదని పేర్కొన్న పిటిషనర్ల తరపున న్యాయవాదులు. ఎక్కడైతే ప్రక్రియ ఆగిందో అక్కడ్నుంచే తిరిగి ప్రారంభించామని చెప్పిన ఎన్నికల కమిషన్ తరపున న్యాయవాదులు వాదించారు. బెదిరింపులు, దౌర్జన్యాలు, ప్రలోభాలకు గురై ఎవరైన నామినేషన్లు వేయకపోతే వారికి తిరిగి అవకాశం కల్పించిన ఉత్తర్వులను కోర్టుకు ఎస్‌ఈసీ అందించారు. ఒకసారి ప్రక్రియ ప్రారంభమైతే మళ్లీ రద్దు చేసి ప్రారంభించే అవకాశం లేదని కమిషన్ తరపున న్యాయవాది వాదనలు వినిపించారు.

## ప్రీతీ సుదాన్‌పై ఏపీ ప్రభుత్వం క్రమ శిక్షణ చర్యలు

**అమరావతి, ప్రజాపాలన :** విశ్రాంత ఐఏఎస్ అధికారిణి ప్రీతీ సుదాన్‌పై క్రమశిక్షణ చర్యలకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2005-06 సంవత్సరంలో వ్యక్తిగత సెలవులను దుర్వినియోగం చేయటంపై క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్టడీ టూర్ పేరిట కుటుంబంతో గడిపేందుకు అమెరికా వెళ్లారని నిర్ధారణ అయింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాల్సిందిగా సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రీతీ సుదాన్ కేంద్రారోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ కార్యదర్శిగా పని చేసి గతేడాది ఉద్యోగ విరమణ చేశారు.

## జగన్ రోజువారీ ఆదాయం రూ.300 కోట్లు

### మాజీ ఎంపి జెసి ఆరోపణ



**అనంతపురం, ప్రజాపాలన :** టిడిపి సీనియర్ నేత, మాజీ ఎంపి జెసి దివాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలో రాజకీయాలు కలుషితం అయ్యాయని, అభివృద్ధి చూసి ప్రజలు ఓటు వేస్తారనుకుంటే పొరపాటేనని అన్నారు. మంగళవారం ఆయన అనంతపురంలో మీడియాతో మాట్లాడుతూ.. సిఎం జగన్ ఒక్క రోజు మిగతా 2లో..

## 'తుప్పలు పట్టుకుపోయాడు తుప్పు నాయుడు'

### చంద్రబాబుపై ఎంపీ విజయసాయిరెడ్డి వ్యంగ్యాస్త్రాలు



**అమరావతి, ప్రజాపాలన :** ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడిపై ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. చంద్రబాబు తీరును ఎండగట్టారు. "ఎన్నికల ఫలితాలు ఊహించినట్టుగా రాకపోతే ఓటమిని సమీక్షించుకుంటాం అంటారు ఎవరైనా. నాలుగో విడత 41.7 శాతం ఓట్లు పడ్డాయని సొల్లు మాటలు చెబుతూనే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసాడు చంద్రబాబు. ఇతను మారడు. తను భ్రమల్లో జీవిస్తూ అందరిని అందరినీ అదే భ్రాంతిలో ఉంచాలని చూస్తాడంటూ" విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. "పంచాయతీ తుది దశ పూర్తయ్యే సరికి తుప్పలు పట్టుకుపోయాడు తుప్పు నాయుడు. ఈ నకిలీ నాయుడు ప్రచారం చూసి జనమే గుణపాఠం చెప్పారు. వైఎస్సార్ సీపీ పేరుతో నకిలీ వెబ్‌సైట్ పెట్టి నైజీరియా మోసగాళ్ల ముఠా స్థాయికి దిగజారాడు. మున్సిపల్ ఎన్నికల్లోనూ టీడీపీకి ఇంతకంటే పరాభవం తప్పదంటూ" విజయసాయిరెడ్డి మరో ట్వీట్‌లో పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రశాంతంగా పంచాయతీ ఎన్నికలు జరిగాయని ఎలక్షన్ కమిషన్, పోలీసు శాఖలు వెల్లడించాయని ఆయన మరో ట్వీట్ చేశారు. " వైఎస్ జగన్ 20 నెలల సంక్షేమ పాలనకు కృతజ్ఞతగా దక్కిన అఖండ విజయం ఇది. టీడీపీ అడ్రసు గల్లంతయి గ్రామాలన్ని వన్ సైడుగా మారడం వల్ల అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా పోయిందని'' ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## కరోనా వ్యాక్సిన్ దుష్పరిణామాలకు నష్టపరిహారం : డబ్ల్యుహెచ్ఓ




లండన్: అంతర్జాతీయ కరోనా వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం ద్వారా 'కొవాక్స్' ను ప్రపంచ ఆరోగ్య సంస్థ 92 పేద దేశాలకు వ్యాక్సిన్ ఉచితంగా పంపిణీ చేస్తోంది. అయితే ఈ వ్యాక్సిన్ కారణంగా దుష్పరిణామాలు తలెత్తితే నోఫాల్ట్ పరిహార ప్రణాళిక కింద పరిహారం చెల్లించేందుకు డబ్ల్యుహెచ్ఓ అంగీకరించింది. ఇది కొవిడ్‌కు సంబంధించి అంతర్జాతీయ స్థాయిలో అమలు కానున్న ఏకైక నష్ట పరిహార కార్యక్రమం, అలాగే అలాగే అంతర్జాతీయ స్థాయిలో పనిచేసే మొదటి, ఏకైక వ్యాక్సిన్ దుష్పరిణామాల పరిహార యంత్రాంగం ఇదేనని డబ్ల్యుహెచ్ ఒక ప్రకటనలో తెలిపింది. అర్హులందరికీ వేగవంతమైన, సముచితమైన, ఆరోగ్యవంతమైన, పారదర్శకమైన న్యాయం అందించడమే మిగతా 2లో..



## జగన్ రోజువారీ ఆదాయం రూ.300 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆదాయం రూ.300 కోట్లు అని, అయితే ఇది ఎంతవరకు నిజమో.. తెలియదు కానీ ప్రజల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోందని షాకింగ్ కామెంట్స్ చేశారు. అభివృద్ధి చూసి వైసిపికి ఓటేశారని చెప్పడం అబద్ధమని, అదంతా వైసిపి నేతల దొంగ మాటలని అన్నారు. డబ్బులు లేనిదే ఎన్నికల్లో ఎవరూ గెలవలేరని, డబ్బు ప్రభావంతోనే ఎన్నికల్లో గెలుపొందుతున్నారని వ్యాఖ్యానించారు. ఇక, చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంను బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారని, అయినా వైసిపితో పోటీ పడి డబ్బులు ఇవ్వలేక ఓడిపోయారని అన్నారు. అక్కడ అధికార పార్టీ డబ్బుకు తోడు పోలీసులు కూడా భయబ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. అందుకే కుప్పంలో టిడిపి ఓటమి పాలైందన్నారు. ఇదిలా ఉండగా, తెలంగాణ పెద్దపల్లి లో జరిగిన న్యాయవాద దంపతుల హత్యపై దివాకర్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ హత్యలో అన్ని ఆధారాలు ఉన్నా విచారణ ఎందుకని ప్రశ్నించారు.

## కరోనా వ్యాక్సిన్ దుష్పరిణామాలకు నష్టపరిహారం : డబ్ల్యుహెచ్ఓ

(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమ లక్ష్యమని పేర్కొంది. భారత్‌తో సహా పలు ఆఫ్రికా, ఆగేయాసియా దేశాలు కొవాక్స్ కార్యక్రమంలో భాగంగా ఉన్నాయి. ఈ పథకం ద్వారా టీకాలను ఉచితంగానే అందిస్తున్నప్పటికీ.. వాటి వల్ల కలిగే దుష్పరిణామాలకు ఎవరు భాద్యులంటూ పలు విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు ఈ ఫిర్యాదులను ఏ విధంగా పరిష్కరించాలనేది ఆయా ప్రభుత్వాలకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పందించింది. ఈ కార్యక్రమాన్ని అనుసరించి కొవాక్స్ పథకం కింద టీకా తీసుకున్న వారిలో ఎక్కువ దుష్పరిణామాలు తలెత్తితే న్యాయస్థానం, ఫిర్యాదులు తదితర విధానాలతో నిమిత్తం లేకుండా అర్హులకు వెంటనే పరిహారం చెల్లిస్తారు. కరోనా వ్యాక్సిన్ పరిహారానికి పరిహారానికి సంబంధించిన దరఖాస్తులు మార్చి 31 నుంచి అందుబాటులో ఉంటాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. కాగా, ఈ వెసులుబాటు జూన్ 30, 2022 వరకు అందుబాటులో ఉంటుందని ప్రకటించింది.

లిఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి గారిని కలిసిన సర్పంచులులి

## నూతన సర్పంచులకు, వార్డు సభ్యులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



**ఎమ్మిగనూరు ప్రజాపాలన న్యూస్:** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైసీపీ బలపరిచిన అభ్యర్థులు 43 మంది గెలుపొందడం ఆనందదాయకమని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులను ఎమ్మెల్యే వారికి మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి గారు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాజాగా గెలుపొందిన సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ, కుల బహిష్కరణలు చట్టరీత్యా నేరం: తహసీల్దార్



**వేటపాలెం, ప్రజాపాలన:** గ్రామ, కుల బహిష్కరణలు చట్టరీత్యా నేరాలని అటువంటి సంఘటనలు జరుగకుండా, సమస్యను శాంతియుతంగా చట్టాలకు లోబడి పరిష్కారించుకోవాలని స్థానిక తహసీల్దార్ కె ఎల్ మహేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పుల్లరిపాలెం గ్రామ పంచాయతీ రామచంద్రాపురం మత్యకార గ్రామంలో కోడూరి వెంకటేశ్వర్లు గ్రామస్తులలో కొందరు తను వేట చేసుకునే పడవ, ఇంజన్, వలలు స్వాధీనం చేసికొన్నారని తిరిగి ఇప్పించాలని, తన కుమారుణ్ని గ్రామంలోనికి రానివ్వటం లేదని ఉన్నతాధికారులకు చేసిన ఫిర్యాదుపై కాపులతో, గ్రామస్తులతో సమావేశం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కొన్ని నెలలుగా పూర్తి పరిష్కారం కాని మాజీ వైసిపి ఎంపిటిసి కోడూరి వెంకటేశ్వర్లు సమస్యపై గ్రామస్తులతో జిల్లామత్యశాఖ సంయుక్త సంచాలకులు చంద్రశేఖర్ రెడ్డి, ఉపసంచాలకులు రంగనాధబాబు, చీరాల రూరల్ సిఐ రోశయ్య, ఎస్ఐ కె కమలాకర్ లు గ్రామ కాపులతో, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి సయోధ్య చేయడానికి అధికారులు ప్రయత్నిచడం జరిగింది. అనంతరం పడవ, ఇంజన్, వలలు వెంకటేశ్వర్లుకు స్వాధీనం చేసినట్లు తెలిపారు. గ్రామంలోనికి రానివ్వడం లేదనే విషయమై గ్రామస్తులు తాము ప్రత్యేక సమావేశం వేసుకొని తమ నిర్ణయాన్ని తెలియ చేస్తామని తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

## వనితా వైష్ణవిక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా భీష్మ ఏకాదశి

వేటపాలెం, ప్రజాపాలన: స్థానిక అనుమల్లిపేట ఆర్యవైశ్య కళ్యాణమండపంలో వనితా వైష్ణవిక్లబ్ ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని 102మంది ముత్తైదువులచే అష్టలక్ష్మి కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంధానకర్తలుగా, ప్రదానదాతలుగా వాసవీ మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి కోడూరి ఇంద్రవతి, కోడూరి భారతి గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు చుండూరి గాయత్రి మాట్లడుతూ పూజ అనంతరం పురోహితులు హనుమాచార్యులు అందరికి మంత్ర పుష్పం నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేసి, ప్రధాన పూజలో కూర్చున్న ముత్తైదవులుకు పసపుకుంకుమలు అందచేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికి సుఖసంతోషాలు, కలగచేయాలని మంగళ సౌఖ్యాలు కలగాలని లక్ష్మీదేవిని ప్రార్థించడం జరిగిందన్నారు. సామూహిక కుంకుమ పూజలు వల్ల లోకకల్యాణం జరుగుతుందన్నారు. ఇంతటి విశిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గొడవర్తి అంబికా, కోశాధికారి సునీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రొ. విశ్వనాథ రెడ్డిని వెరిఫికేషన్ అధికారిగా తొలగించండిలి











**కర్నూలు ప్రజా పాలన న్యూస్:** రాయలసీమ యూనివర్సిటీ లో పీజీ సెట్ కౌన్సెలింగ్ లో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న యూనివర్సిటీ రెక్టార్ ప్రొ. విశ్వనాథరెడ్డిని వెరిఫికేషన్ అధికారిగా తొలగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. లేనిపోని నిబంధనలు పెట్టి కౌన్సెలింగ్ కు వచ్చిన విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ,కౌన్సెలింగ్ కు వచ్చిన విద్యార్థులను వెనుకకు పంపించడం దారుణం అన్నారు. లేనిపోని కారణాల వల్ల గ్రామీణ విద్యార్థులను వెనుకకు పంపించ డం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. విద్యార్థులను యూనివర్సిటీ లో చేరకుండా చిన్న చిన్న వాటికి అలగేషన్స్ చేస్తూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. దీనివల్ల వినుగు చెందిన విద్యార్థులు కౌన్సెలింగ్ నుండి వెనుతిరిగి వెళ్తున్నారని తెలిపారు. దీనన్నింటికి కారణం అయిన ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డిని వెంటనే వెరిఫికేషన్ అధికారిగా తొలగించాలని ధర్నా నిర్వహించారు. పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కార్యదర్శి రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కార్యదర్శి మోహన్ వైస్సార్ ఎస్యు దిలీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా కల్పలత ప్రచారం



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన) :** కృష్ణా-గుం టూరు జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న తనకు, పీఆర్టీయూ , వ్యాయామో పాధ్యాయ సంఘం, బహుజన టీచర్స్ అసోసియే షన్ మరియు 43 మిత్ర సంఘాలు బలపరచిన , తన కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించ వల సినదిగా కల్పలత కోరారు. ఈ సందర్భంగా పెను గం చిప్రోలు మండలంలోని పలు పాఠశాలలోని ఉపాధ్యా యినీ, ఉ పాధ్యాయులను కలిసి ఆమె ఓట్లను అభ్య ర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ , యూ నిఫైడ్ సర్వీస్ రూల్స్ సాధించటం, మహి ళా ఉపాధ్యా యినులకు , కేంద్ర ప్రభుత్వం లాగా రెండు సంవత్స రముల చైల్డ్ కేర్ లీవు సాధన, ఎయిడెడ్ పోస్టుల భర్తీ, మహిళలకు ఇప్పుడున్న 5 ప్రత్యేక సెలవులకు అద నంగా మరొక ఐదు సెలవులు సాధన వంటి అంశము లు సాధనే ధ్యేయంగా, పోటీ చేస్తున్నారన్నారు. ఈ కా ర్యక్రమంలో పీఆర్టీయూ- పెనుగంచిప్రోలు మండల శా ఖ అధ్యక్షుడు మర్రి.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి షేక్. మహ్మద్ రఫీ,రాష్ట్ర కార్యదర్శి.అక్బర్ పాషా, వ్యాయామోపాధ్యాయుల సంఘ నాయకులు వేగినేటి. రమణ బిటిఎ పెనుగంచిప్రోలు మండల శాఖ అధ్యక్షుడు ఆ రేపల్లి.ప్రకాష్, .కొండయ్య , పీఆర్టీయూ సంఘ గౌరవ సలహాదారులు ముక్కా.సత్యనారాయణ, జిల్లా ఉ పాధ్యక్షులు పచ్చల.సునీల్ కుమార్, షేక్.కరిముల్లా , జిల్లా కార్యదర్శి బాణావత్.రాములు నాయక్ , నా యకులు నజీర్ ,మురళీ కృష్ణ , ముండ్లపాడు గొర్రె పాటి శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గోపినేనిపాలెం గ్రామంలో వైసీపీ విజయోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న సర్పంచ్ బి. శ్రీనివాసరావు



**వత్సవాయి (ప్రజాపాలన ప్రతినిధి) :** వత్సవా యి మండలంలోని గోపినేనిపాలెం గ్రామంలో సోమవారం సాయంత్రంగ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల విజయోత్సవ కార్యక్రమమునకు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా బి శ్రీనివా సరావు మాట్లాడుతూ నన్ను నమ్మి గెలిపించిన గోపినేనిపాలెం గ్రామ ప్రజలకు నా పదవీకాలం పూర్తయ్యే వరకు మీ సేవకై, గ్రామ అభివృద్ధికి నా జీవితం అం కితం చేస్తానని, నా గెలుపుకి కృషి చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా ను అని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని అన్నారు. గ్రామంలో ఉ న్నటువంటి డ్రైనేజీ, మంచినీటి, విద్యుత్, శానిటేషన్, సిసి రోడ్లు, సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తాన ని అన్నారు. గ్రామ ప్రజలకు ఇంకా ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కే రాంబాబు, కె వెంకటేశ్వర రావు, యం రామారావు, బి బాలాజీ, షేక్ లాలు, షేక్ బాబు, డాక్టర్ మాణిక్యరావు, ముప్పిడి రాజు, కె వెంకటేశ్వర్లు, మరియు వైఎస్ఆర్సిపి నాయ కులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా గెలుపొందిన వైసీపీ గ్రామ పంచాయతీ సర్పంచికి ఘన సన్మానం



**వత్సవాయి (ప్రజాపాలన ప్రతినిధి):** వత్సవాయి మండలంలోని పెద్దమోదుగుపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ పాలకవర్గ స భ్యుల అభినందన సభ మంగళవారం ఏర్పాటు చేశా రు.

ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసన సభ్యులు సామినేని ఉ దయభాను పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పెద్దమో దుగుపల్లి గ్రామ పంచా యతీ సర్పంచ్ కళ్యాణం తేజ శ్రీ , వార్డు సభ్యులు, గ్రామ నాయకు లను శాలువతో ఘనంగా సన్మానించారు.

## సెయింట్ ఆన్స్‌లో ప్రారంభమైన జెఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు



**వేటపాలెం, ప్రజాపాలన:** స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో మంగళవారం జెఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు ప్రారంభమైనాయని కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను తమ కళాశాలలోని టిసియస్ ఐయాన్ సెంటర్ లో ఆన్లైన్ వద్ధతిలో, కరోనా నిభంధనలు పాటిస్తూ నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పొగడదండ రవికుమార్ అన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నెషనల్ టెస్టింగ్ ఎజెన్సి, న్యూఢిల్లి వారి ఆధ్వర్యములో ప్రకాశం జిల్లాలో జెఈఈ మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్షలను తమ కళాశాలలోనే నిర్వహిస్తున్నారని, మొదటి విడత పరీక్షలు 23-02-2021 మంగళవారం నుంచి 26-02-2021 ఆదివారం వరకు జరుగుతాయన్నారు.

మంగళవారం నిర్వహించిన బి. ఆర్క్, బి. ప్లానింగ్ పరీక్షలకు 277మందికి విద్యార్థులకు గాను 258 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఈ పరీక్షలకు షేక్ ఆలీసాహెబ్ పర్యవేక్షకులుగా వ్యవహరిస్తున్నారన్నారు.

## అంగరంగ వైభవంగా పడిపూజ కార్యక్రమం



**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన) :** పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామంలో అంగరం గ వైభవంగా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించా రు,ఈపూజ కార్యక్రమనికి దీక్ష స్వాములు,గ్రామం ప్ర జల సహకారంతో చేయగా,జగ్గయ్యపేట మాజీ ము న్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్(చిన్న)ఈ భజన కార్యక్రమనికి 10000/-రూపాయలు విరాళం ఇచ్చా రు,వీరి సతీమణి శ్రీలత భజన కార్యక్రమలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు, గురు స్వాములు ఈమెను శాలువాతో సత్కరించారు,శ్రీ లక్ష్మి తిరు పతమ్మ భజన బృందం అనిగండ్లపాడు వారు భజన గీతాలు పాడగా,పాపమాంబ వంశీకులు శ్రీ తిరుపత మ్మ దేవస్థానం ప్రధాన అర్చకులు మరిబోయినా వెం కటరమణ స్వామి,మరిబోయినాసూరిబాబు,గోనేపల్లి సూరిబాబు (నారాయణ) స్వాములు పూజ కార్య క్రమం నిర్వహించారు,ఈ భజన కార్యక్రమంలో దీక్ష స్వాములు,గ్రామంలోని భక్తులు పాల్గున్నారు.

## నూతన హెల్త్ సబ్ సెంటర్‌కు శంకుస్థాపన



**కారంపూడి, ప్రజాపాలన:** మండలంలో నీ ఒప్పిచర్ల గ్రామంలో సుమారు 15.75లక్షల రూపాయల ఖర్చుతో.. హెల్త్ సబ్ సెంటర్ కు మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి చేతుల మీదగ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా గోపూజ లక్ష్మిగణపతి హెూమం



**పెనుగంచిప్రోలు23ఫిబ్రవరి(ప్రజాపాలన):** పెనుగంచిప్రోలు గ్రామంలో శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వార్షికకళ్యాణ ప్రాంగణంలో స్థలం శుద్ధి కొరకు గో పూ జ లక్ష్మీ గణపతి హెూమం ఆలయ అర్చకులు మ రి యు వేద పండితులు నిర్వహించారు

## ఏంజిల్ బ్యూటీ పార్లర్ ప్రారంభం



**వత్సవాయి (ప్రజాపాలన ప్రతినిధి) :** మండల కేంద్రమైన వత్సవాయి గ్రామంలో సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ అను స్వచ్ఛంధ సంస్థ వారు టాటా ట్రస్ట్ స హకారం తో బ్యూటిషన్ శిక్షణ పొంది ఏంజి ల్ బ్యూ టీ పార్లర్ ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమాని సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ ఫైనాన్స్ టీమ్ శ్రీమతి అపర్ణ, శైలజ చేతుల మీద ప్రారంభించారు, వారు మాట్లాడుతూ అందరికి మంచి సర్వీ సలు అందిస్తూ బిజినెస్ ని మెరుగుపర్చుకోవాలని పే ర్కొన్నారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ అల్లాబక్షు షేక్, నియోజకవర్గం సమన్వయకర్త యం. రాజేశ్వరరావు, పార్లర్ నిర్వాహకులు అనూష, స్కిల్ మి త్రలు , మాధవరావు పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : నరేంద్ర వర్మ



**బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి :** కర్లపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశం.. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కీఃఎఃశే కింజరాపు ఎర్రం నాయుడు జయంతి సందర్భంగా 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ... పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి రాబోవు రోజుల్లో టీడీపి దే ప్రభుత్వం. మండలంలో జడ్పిటిసి, ఎంపిటిసిఎన్నికల్లో విజయం మాదే. వైసిపి పరిపాలన పై ప్రజలు విసిగిపోయారు. త్వరలో జరగబోయే ఉపాధ్యాయ, ఎం ఎల్ సి ఎన్నికల గురుంచి మండలంలో పార్టీ బలోపేతం కు తీసువాల్సిన నిర్ణయలు. తదితర అంశాలు పై మండల నాయకులు , కార్యకర్తలు తో బాపట్ల నియోజకవర్గ ఇంచార్జి వేగేశన నరేంద్ర వర్మ చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ, రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్ బాబు మరియు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి పల్లం సరోజిని,మాజీ ఎంపిపి మానం విజేత,సీనియర్ నాయకులు పమిడి భాస్కరరావు,కర్లపాలెం మండల అధ్యక్షుడు ఎపురి భూపతిరావు,మండల నాయకులు , ఎంపీటీసీ జడ్పీటీసీ అభ్యర్థులు మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీటీడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**అమరావతి. ప్రజాపాలన :** ప్రజా రవాణా శాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి ని పి టి డి వై ఎన్ ఆర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అబ్రహాం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ కలసి సమస్యలను వివరిస్తూ పరిష్కారం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన తర్వాత ఇప్పటివరకు కూడా ప్రభుత్వ సర్వీస్ రూల్స్ ను ఆర్టీసీ ఉద్యోగులకు వర్తింవ చేయకపోవడం వల్ల క్షేత్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి దృష్టికి తీసుకువెళ్లి ఆవేదన వెలిబుచ్చారు. ఉద్యోగులకు సంబంధించిన సమస్యల పరిష్కారం విషయంలో యాజమాన్యం సర్వీస్ రూల్స్ ఇంకా రాలేదు అనే నెపంతో ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తుందని తెలియజేసినారు . ఉద్యోగుల ఇబ్బందుల దృష్ట్యా సదరు విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన ప్రభుత్వ రూల్స్ అమలు చేయించేలా చర్యలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కాకముందు పెండింగ్లో ఉన్న 2017 వ సంవత్సరం నుండి 2019 వ సంవత్సరం వరకు మూడు సంవత్సరాల లీవ్ ఎన్కాష్మెంట్ ను ఇప్పించాలని.. గతంలో ఏపీఎస్ఆర్టీసీలో ఇచ్చే అలవెన్సులు అన్ని కరోనా సమయంలో నిలుపుదల చేశారని ప్రస్తుతం సర్వీసులు అన్ని తిరుగుచునందున ఉద్యోగులకు ఇచ్చే అన్ని అలయన్స్ లతోపాటు మంత్లీ ఇన్సెంటివ్ కూడా ఇప్పించే లా చర్యలు తీసుకోవాలని కోరారు. చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు 2016 సంవత్సరం నుండి ఇప్పటి వరకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ ద్వారా ఉద్యోగాలు కల్పించ లేదని వారందరికీ కూడా ప్రభుత్వ శాఖలలో ఎక్కడో ఒక దగ్గర ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాలపై... సజ్జల రామకృష్ణారెడ్డి స్పందిస్తూ పిటిడి ఉద్యోగుల సమస్యల అన్నింటిని త్వరలో పరిష్కరించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని .. పరిష్కరిస్తామని..హామీ ఇచ్చారు .ప్రత్యేకంగా నూతనంగా ప్రజా రవాణా శాఖ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆర్ పి ఠాకూర్



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలను సందర్శిస్తూ ఉద్యోగుల వద్దకు వెళ్లి “సమస్యలు ఉంటే చెప్పండి పరిష్కరిస్తాం”... సంస్థ అభివృద్ధికి సహకరించండి... అంటూ ప్రతి ఉద్యోగి సమస్యను వింటూ వాటి పరిష్కారానికి చొరవ తీసుకునే కార్యక్రమం చేపట్టడం ఉద్యోగుల లో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తోందని ఈ సందర్భంగా వారికి ఉద్యోగుల అందరి తరపున అభినందనలు తెలియజేస్తూ సంస్థ అభివృద్ధి లో మా అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కాకర్ల వెంకటరామిరెడ్డి , వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శేషగిరి రావు , గుంటూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కృష్ణా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## నగర అభివృద్ధి సేవ సంఘం (ఎన్ఎఎస్ఎస్) కడపజిల్లా అధ్యక్షునిగా షేక్. బాబా ఫక్రుద్దీన్



**ఒంగోలు, ప్రజాపాలన :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నగర అభివృద్ధి సేవ సంఘం కడపజిల్లా అధ్యక్షునిగా షేక్. బాబాఫక్రుద్దీన్, ఒంగోలులో నగర అభివృద్ధి సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్. ఖలీఫాతుల్లాబాషా నుంచి,ఆయన నివాసములో నియామక పత్రము తీసుకున్నారు. ఈ సంధర్భంగా కడపజిల్లా నగర అభివృద్ధి సేవా సంఘం నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన షేక్. బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, నన్ను నగర అభివృద్ధి సేవ సంఘం కడపజిల్లా అధ్యక్షుడు గా నియమించినందుకు, రాష్ట్ర అధ్యక్షుడు షేక్. ఖలీఫాతుల్లాబాషా కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానం చేస్తూ, వారధిగా సేవ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అభివృద్ధి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విశ్వనాధపల్లి వెంకటేశ్వరరావు(కొత్తపాలెం బాబు) తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం



- నగర అభివృద్ధి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లాబాషా
- – నూతన రాష్ట్రకమిటీ జనరల్ సెక్రెటరీగా నూతల పాపారావు, ట్రెజరర్‌గా షేక్ జమీల్

**ఒంగోలు, ప్రజాపాలన :** రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల అభివృద్ధియే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కార మే ధ్యేయంగా, నగర అభివృద్ధి సేవా సంఘం కృషి చేస్తుందని సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లాబాషా అన్నారు. ఒంగోలులో జరిగిన సమావేశంలో నూతన రాష్ట్రకమిటీని ప్రకటించారు. విజయవాడ చెందిన నూతల పాపారావు జనరల్ సెక్రెటరీగా, కందుకూరుకు చెందిన షేక్ జమీల్ కోశాధికారిగా,విజయవాడకు చెందిన షేక్ ఖాజాఅలీ, రాజంపేటకు చెందిన షేక్ అబ్దుల్‌సలాం, రేపల్లెకు చెందిన విశ్వనాధపల్లి వెంకటేశ్వరరావు (బాబు),ఏలూరుకు చెందిన షేక్ ఇమామ్, సీరాల భాస్కర్‌లు రాష్ట్ర ఉపాధ్యక్షులుగాను, నంద్యాలకు చెందిన షేక్.షంషాద్, గుంటూరుకు చెందిన ఎండి.ఆరిఫ్, ఏలూరుకు చెందిన దిడ్ల.అంజిలో, శ్రీకాళహస్తికి చెందిన షేక్ అల్తాఫ్, కాకినాడకు చెందిన షేక్.వలి, ఒంగోలుకు చెందిన రావులపల్లి నాగేంద్రయాదవ్ లను రాష్ట్ర కార్యదర్శులుగా నియమించారు. విశాఖపట్నం చెందిన సి. హెచ్ రాజాబాబు, మాచర్ల కు చెందిన షేక్ అబ్దుల్ రహీం లు, జాయింట్ సెక్రటరీలుగా నియమితులయ్యారు. నూతన రాష్ట్రకమిటీ సభ్యులకు నియామకపత్రాలను, సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లాబాషా అందజేశా రు. తమ తమప్రాంతాలలో సమ స్యలపరిష్కారానికి కృషిచేయడంతో పాటు, ఆయా ప్రాంతాలఅభివృద్ధికి నగరఅభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో, కార్యక్రమాలు విస్తృతం చేయాలని, నూతన రాష్ట్రకమిటీ సభ్యులకు, రాష్ట్రఅధ్యక్షులు షేక్.ఖలీఫాతుల్లాబాషా పిలుపునిచ్చారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్



**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన :** చీరాల మునిసిపాలిటికి త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ పోలా భాస్కర్ అధికారులతో సమీక్ష జరిపారు. వేటపాలెం మండలం సెయింటాన్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను ఆయన పరిశీలించి గట్టి భద్రతా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. చీరాల ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ ఏసయ్య, డీఎస్పీ శ్రీకాంత్, ఇతర మున్సిపల్ రెవెన్యూ పోలీసు అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సామూహిక అష్టలక్ష్మి కుంకుమ పూజలు

**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన :** అనుమల్లిపేట ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు వనిత వైష్ణవి క్లబ్ ఆధ్వర్యంలో భీష్మ ఏకాదశి ని పురస్కరించుకొని, 102మంది ముత్తైదవుల చే అష్టలక్ష్మి కుంకుమపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం క్లబ్అధ్యక్షురాలు చుండూరి గాయత్రి, కార్యదర్శి గొడవర్తి అంబికా, కోశాధికారి సునీత నిర్వహించారు. కార్యక్రమంలో సంధానకర్తలుగా మరియు ప్రదానదాతలుగా వాసవీ మహిళాసంఘం గౌరవ అధ్యక్షురాలు కోడూరి ఇంద్రవతి, కోడూరిభారతి లు పాల్గొన్నారు. పూజ తదుపరి పురోహితులు హనుమాచార్యులు అందరికి మంత్ర పుష్పం నిర్వహించి ,తీర్థప్రసాదాలు, ప్రధాన పూజలో కూర్చున్న ముత్తైదవులకు, పసుపు కుంకుమలు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి సుఖసంతోషాలు, మంగళ సౌఖ్యాలు కలగచేయాలని, లక్ష్మీదేవిని ప్రార్థించడం జరిగిందన్నారు. సామూహిక కుంకుమపూజల వల్ల లోక కల్యాణం జరుగుతుందన్నారు. భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది.

## సత్తా చాటిన కొత్తపేట హైస్కూల్ విద్యార్థులు



**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన :** ఈ నెల14 నుండీ 21 వరకూ జరిగిన రోటరీ యువజన వారోత్సవాలలో, 16 అవార్డులు సొంతం చేసుకున్న, వేటపాలెం మండలం కొత్తపేటహైస్కూల్ విద్యార్థుల అభినందనసభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ ఇరపని విక్టోరియా రాణి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఒత్తిడి లేని, ఆహ్లాదకరమైన చదువు కొనసాగిస్తున్నారన్నారు. చదువుతో పాటుగా భావవ్యక్తీకరణ నైపుణ్యం,నాయకత్వ లక్షణాలు చిన్న నాటి నుండే పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రోత్సహిస్తున్న రోటరీ పెద్దలు వలివేటి మురళీ కృష్ణ ,మువ్వల రామారావు తదితరులకి కృతజ్ఞతలు తెలియజేశారు. క్విజ్ ,చదరంగం ,చిత్ర లేఖనం లాంటి పోటీల్లో రాణించిన చిన్నారుల ను అభినందించారు. నృత్య పోటీల్లో ఆరుగురు బహుమతులు పొందారన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎస్జీడీ ఖురేషి ,హేమంత్ కుమార్ ,డేవిడ్ ,గైడ్ టీచర్లు పవని భాను చంద్ర మూర్తి ,సీఆర్పీ బత్తుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో 350 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు



**నరసరావుపేట. ప్రజాపాలన :** నరసరావుపేట పట్టణంలోని జేఎన్టీయూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు, కంప్లీట్ రక్త పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ హాలో డాక్టర్ వి వి సుబ్బారావు మాట్లాడుతూ కళాశాల విద్యార్థులలో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా భాగంగా రక్త పరీక్షలు జరిపి వారికి తగిన ప్రికాషన్స్ ఇచ్చి వారిని ఆరోగ్యవంతులుగా ఉంచేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె శోభన్ బాబు, ప్రొఫెసర్లు రాజ్యలక్ష్మి, డాక్టర్ వైఎస్ కిషోర్ బాబు, శ్రీమతి ఫణి సుష్మ, డాక్టర్ జి పి రాజు, డాక్టర్ ఎస్ రాధాకృష్ణ, జి మాధవి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మరామానంద ఆశ్రమంలో మండపార్చన

**ఘంటశాల, ప్రజాపాలన:** మండల పరిదిలోని శ్రీకాకుళం శివారులో వేంచేసియున్న శ్రీ ఆత్మరామానంద ఆశ్రమం 86 వార్షికోత్సవంలో భాగంగా రెండో రోజు కార్యక్రమాలలో భాగంగా మండపార్చన ఘనంగా నిర్వహించినట్లు ఆలయ చైర్ పర్సన్ ఇందుకాకుళేశ్వరరావు దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమ చైర్‌పర్సన్ ఇందు కాకుళేశ్వరావు మాట్లాడుతూ మంగళవారం ఉదయం సకల దేవతారాధన, మండపార్చనలు, సీతామారంజనేయుస్వామి వార్లకు అభిషేకము,ఆంజనేయ స్వామికి తమలపాకు అర్చన, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, మండపారాధన, మన్యసూక్త హవనము, దుర్గా సూక్తహోమము, సుబ్రమణ్యహోమము, కాళభైరవ హోమము వేదపండితుల మత్రోశ్చరణతో నిర్వహించామన్నారు. నేడు సకల దేవతారాధన, మండపార్చనలు, గణపతి హోమము, దక్షిణామూర్తి హోమము, ప్రత్యంగిరా హోమము, సుబ్రమణ్య, మృత్యుంజయ హోమములు, అనంతరం మహా మంగళ పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వినియోగములు నిర్వహించునున్నట్లు తెలిపారు. అలాగే నేడు 2 వేల మందికి అన్న సమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారనీ ఆలయ చైర్ పర్సన్ ఇందుకాకుళేశ్వరరావు తెలిపారు.

## రెండో దశలో వారు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోండి



**ఘంటశాల, ప్రజాపాలన:** రెండో దశ వారైన ఫ్రంట్ లైన్ వర్కర్స్ అందరూ కూడా రెండు రోజుల్లో కోవిడ్ వ్యాక్సినేషన్ తీసుకోవాలనీ యం.పి.డి.ఓ. కె.వి.సుబ్బారావు మంగళవారం సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని 3 ప్రాథమికారోగ్య కేంద్రాల వైద్యాధికారులైన డా. జి.రాజేంద్రప్రసాద్, డా. వి.హిమబిందు, డా. డి.దుర్గాభావానీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యం.పి.డి.ఓ. మాట్లాడుతూ మొదటి దశలో హెల్త్ వర్కర్స్ అందరికీ కోవిడ్ వాక్సినేషన్ ఇవ్వటం పూర్తి అయ్యిందనీ, ఇక రెండవ దశ ఫ్రంట్ లైన్ వర్కర్స్ అయిన రెవెన్యూ శాఖ, పంచాయితీ శాఖ సిబ్బంది ఉన్నారనీ, ముఖ్యంగా పంచాయితీ సిబ్బంది అయిన సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, శానిటేషన్ వర్కర్స్ ఉన్నారనీ వారందరీ రెండు రోజుల్లో వ్యాక్సినేషన్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలనీ వైద్యాధికారులకు యం.పి.డి.ఓ కె.వి.సుబ్బా రావు సూచించారు.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 24 ఫిబ్రవరి 2021

# 'విశాఖ'పై వీధి రాజకీయాలు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణ పేరిట ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పార్టీల విన్యాసాలు చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతోంది, ఆవేశంగా ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్న ఈ నేతల్లో అనేకమంది విశాఖపట్టణాన్ని ఏదో రకంగా దోచుకున్నవారే. వారిలో స్టీల్ ఫ్యాక్టరీని తమ ఉపాధిగా భావించి కోట్లాది రూపాయలు ఆర్జించిన వారే. స్టీల్ ప్లాంట్ భూములపై, ఆస్తులపై కన్నేసిన వారు కూడా వారిలో లేకపోలేదు. నిబంధనలకు వ్యతిరేకంగా బీచ్ ఒడ్డున భవంతులు కట్టుకున్నవారు, ఎడా పెడా భూదందాలు చేసిన వారు, బతుకు తెరువుకోసం విశాఖకు చేరి షిప్పింగ్, కాంట్రాక్టుల రంగంలో పైకి ఎదిగిన వారు, ఒక పార్టీ లేకపోతే మరొక పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నవారు ఇవాళ గత చరిత్రను తడుముతూ, పాదయాత్రలు చేస్తూ ప్రజలకోసం బూటకపు కన్నీరు కారుస్తున్నారు.

అసలు విశాఖ ఉక్కును నష్టాల పాలు చేసిందెవరు? ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి నగానికి పైగా నిర్వాసితులను రోడ్డు పాలు చేసిందెవరు? స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనుల టెండర్ల విలువను ఇష్టారాజ్యంగా పెంచి కోట్లాది రూపాయలు దోపిడీ చేసిందెవరు? కనీస హక్కులకోసం కార్మికులు అడుగడుగునా పోరాడేలా చేసిందెవరు? 1971లో శంకుస్థాపన జరిగినప్పటికీ ఏడేళ్ల వరకూ నిధులు ఎందుకు కేటాయించలేదు? 1985లో ఎవరి హయాంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణాన్ని నిలిపివేశారు? నిర్మాణ దశలోనే 1500 కోట్లకు పైగా ఖర్చుకాగా, ఈ ప్లాంట్ లాభసాటి కాదని దాన్ని రద్దు చేసేందుకు, విదేశీ సంస్థలకు అమ్మేసేందుకు, బిఐఎఫ్ఆర్ కింద తుక్కు కింద అమ్మేసేందుకు ఎవరు సిద్ధపడ్డారు? తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంట్‌కు ఎందుకు స్వంత ఇనుప గనులు కేటాయించలేకపోయాయి? సోనియాగాంధీని సంతృప్తిపరిచేందుకు రాయబరేలీ వీల్ ప్లాంట్ పేరుతో రూ. 1100 కోట్ల మేరకు నష్టాన్ని స్టీల్‌ప్లాంట్‌పై వేసిందెవరు? లక్షల కోట్ల ఇనుపఖనిజాన్ని తవ్వి దేశీయ ప్లాంట్లకు తరలించేబదులు విదేశాలకు ఎగుమతి చేస్తూ ఉంటే, అవసరమైనప్పుడు ప్లాంట్, తెగనమ్మిన ఘనులా ఇప్పుడు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించేది? కడపలో స్టీలు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ దానికి అవసరమైన ఇనుప ఖనిజ గనులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించలేకపోయిన విషయం నిజం కాదా?

2019 మార్చి నాటికే దేశంలోని 70 ప్రభుత్వరంగ సంస్థలు కొన్ని వేలకోట్ల మేరకు నష్టాల్లో ఉన్నాయని భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ పార్లమెంట్‌కు తెలిపింది. మోదీ ప్రభుత్వం దేశంలోని అన్ని ప్రభుత్వరంగ సంస్థలపై ఒక విధాన నిర్ణయం తీసుకున్నది. వ్యాపార పునర్వ్యవస్థీకరణ, ఉమ్మడి పెట్టుబడులను ప్రోత్సహించడం, ఆధునికీకరణ, మెరుగైన మార్కెటింగ్ వ్యూహాలు, కార్పొరేట్ తరహా యాజమాన్య నిర్వహణ, బోర్డుల్లో వృత్తినిపుణులను అప్పజెప్పాలా? అలా అప్పజెప్పి మనమేం సాధించాం? ఈ దేశంలో మనం యువకులకు అత్యధిక అవకాశాలు కల్పించాలి.

దేశంలో సంపద సృష్టిస్తున్న ప్రైవేట్‌రంగాన్ని కూడా మనం గౌరవించాలి' అని ప్రధాని మోదీ పార్లమెంట్‌లోనూ, ఇటీవల జరిగిన నీతీ ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలోనూ చెప్పారు. అన్ని రాష్ట్రాలు వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని, చట్టపరమైన, అధికారపరమైన అడ్డంకులను తొలగించాలని ముఖ్యమంత్రులకు మోదీ సూచించారు. పీవీ హయాంలో లైసెన్స్ రాజ్‌ను రద్దు చేసినప్పటికీ ప్రభుత్వమే ఉత్పాదక రంగంలోనూ, సేవలరంగంలోనూ, వ్యాపారరంగంలోనూ పాల్గొంటూ మన యంత్రాలు మార్చకుండా, భారీ వడ్డీ భారాన్ని, వనరుల లోటును, పెరిగిపోయిన ఉపకరణాల వ్యయాన్ని కొనసాగిస్తూ కంపెనీ నష్టాల బాటన పడుతుంటే చూస్తూండిపోయిన మహానుభావులా ఇప్పుడు విశాఖ ఉక్కు కోసం పోరాడేది? తమ హయాంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి, అనేక ప్రభుత్వరంగ కంపెనీలను నియమించడం వంటి అనేక చర్యల్ని చేపట్టాలని నిర్ణయించింది. ఇది కేవలం విశాఖ ఉక్కు ప్లాంట్‌కే కాదు, దేశంలోని అనేక ప్రభుత్వరంగ సంస్థలకు వర్తిస్తుంది. నిజానికి దేశ నిర్మాణంలో ప్రభుత్వరంగానికే కాదు, ప్రైవేట్‌రంగానికి కూడా సమాన భాగస్వామ్యం కల్పించాలన్నదే మోదీ సర్కార్ విధానం. 'కేవలం ఐఏఎస్ అధికారులకే అన్నీ ఆర్థిక, పారిశ్రామిక సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోకపోవడం నిజం కాదా? ప్రభుత్వరంగ సంస్థల్లో అనేకం అంతర్గత వనరులను సమీకరించకుండా, సౌకర్యాలను ఆధునికీకరించకుండా, ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచకుండా ప్రజలు కట్టే పన్నులపై ఆధారపడడం సరైనదా? ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పడాలంటే, సామాన్యుడి జీవన ప్రమాణాలు పెరగాలంటే, ఆర్థిక వ్యవస్థ వేగంగా ఊపందుకోవాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పదని మోదీ భావించినందువల్లే ఆ దిశగా చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. గతంలో లాగా మోదీ ప్రభుత్వం ఓటుబ్యాంకు రాజకీయాలు చేయదలుచుకోలేదు, ప్రజలను మభ్యపెట్టి, బూటకపు వాగ్దానాలు చేసి, ఏరు దాటిన తర్వాత తెప్పతగలేయడం మోదీ విధానం కాదు. అధిక పెట్టుబడులతో పాటు కొత్త టెక్నాలజీ రావాలంటే, నాణ్యమైన ఉత్పాదకత జరగాలంటే, ఉపాధి కల్పన పెద్దఎత్తున జరగాలంటే కేవలం ప్రభుత్వరంగం వల్లే సాధ్యం కాదని, ప్రైవేట్‌రంగానికి అవకాశం ఇవ్వాలని మోదీ సర్కార్ ఒక స్పష్టమైన సైద్ధాంతిక లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

ఈ దేశంలో ఒక నిర్దిష్ట లక్ష్యంతో ప్రజల విస్తృత ప్రయోజనాల కోసం కృషి చేయాల్సిన రాజకీయ పార్టీలు ఇవాళ కుత్సిత రాజకీయాలకు పాల్పడుతున్నాయి. ప్రజలను ఆందోళన చేసేందుకు పురికొల్పుతూ ఆ ఆందోళనను తమ ప్రయోజనాలకు ఉపయోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. కాని ఇప్పుడు అలాంటి పాతకాలపు రాజకీయాలకు కాలం చెల్లింది.

దేశంలో పెద్దఎత్తున జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పనను ప్రజలు గమనిస్తున్నారు. మోదీ హయాంలో ఆధునిక గుజరాత్ నిర్మాణం జరిగిందని, ఇప్పుడు ఆధునిక భారత నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని వారికి తెలియనిది కాదు. 'మోదీ నాకు బాగా తెలుసు, ఆయన అవినీతి మచ్చ లేని, నిజాయితీ గల, దేశ ప్రయోజనాల గురించి తపనపడే అంకితభావం గల వ్యక్తి. మోదీ ప్రభుత్వం ఏ చర్య తీసుకున్నా విమర్శించడం ప్రత్యర్థులకు అలవాటైపోయింది' అని మెట్రో రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించిన శ్రీధరన్ చెప్పిన విషయం అర్థం చేసుకోవాలి. ఇప్పటికైనా విశాఖ ఉక్కు విషయంలోనైనా మరే నిర్ణయం గురించైనా నిర్మాణాత్మక, ఆచరణీయమైన సలహాలను ఇస్తే మోదీ సర్కార్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉన్నది. వీధి రాజకీయాలు చేసే వారు ఏమీ సాధించలేరు.




# ఉక్కునాదం...

నడు...నడూ
నడు...నడూ
ఒక్కటై ... ఉప్పెనై
ఉప్పెనంత ...ఉద్యమమై
ఉద్యమ శక్తై ...రగులుతూ
రగులుతూ..రగిలిస్తూ
కదలుతూ...కదిలిస్తూ
నడు..నడూ!
నడు...నడూ!!
ఉక్కు మనది... హక్కు మనది
భూమి మనది ... బతుకు మనది
శక్తి మనది... యుక్తి మనది
శ్రమ మనది...సంపద మనదే...
నడు...నడూ!!
కొవ్వొత్తుల సెంటర్ కాడ
అమరులను తలుచుకుని
కన్నీళ్లు పెడదాం...
కోటి దీపాలవుదాం
మెయిను గేటు కాడ
మన సత్తా చూపుదాం
మహోగ్ర ఉద్యమ జ్వాలై
మహా సమరం చేద్దాం
నడు..నడూ!!
బీచ్‌రోడ్డులోనాజి
మరో సముద్రమౌదాం
జగదాంబకు చేరి
పోరుజెండా లెగరేద్దాం
విశాఖ నగరమంతా..
ఉవ్వెత్తున లేచి
రణనాదం చేద్దాం...
జననాదం వినిపిద్దాం!!
విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు
అమరుల ఆశయాలను సాధిస్తాం.

**Sandhya Alipta's కవితలు శీర్షికలో ఇక పై అన్ని కవితల ప్రచురణ కొనసాగుతుంది.**

**"మనను దాచిన పదాలు" శ్రీర్షికకు అందిన కవితలకు కాంప్లిమెంట్స్ పంపబడును. మీ పూర్తి చిరునామా sandhya.n.ipr @gmail.com కు పంపవలెను.**

# ఆరోగ్యం ఊసులేని అభివృద్ధి నమూనా!

రాష్ట్రప్రజలు సంతోషంగా ఉండాలంటే, మానసికంగా, శారీరకంగా, మేధోపరంగా ఆరోగ్యంగా ఉండాలి. కరోనా వైరస్ లాంటి ఉపద్రవాలు తలెత్తినా తట్టుకుని నిలబడగలగాలి. రాష్ట్ర జీడీపీ పెరుగుదల, తలసరి ఆదాయం పెరుగుదల, నగరాల పెరుగుదల గురించి ప్రభుత్వాలు ఎంత గొప్పలు చెప్పుకున్నా, మానవవనరుల అభివృద్ధి ప్రమాణాలతో చూసినప్పుడు రాష్ట్రం ఇంకా చాలా వెనుకబడి ఉంది. రాష్ట్ర ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నారు.

2019 జూన్ 30, 2019 నవంబర్ 14 మధ్య కాలంలో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 5వ రౌండ్ ఫలితాలు ఈ విషయాన్నే స్పష్టం చేస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో 35.7శాతం, పట్టణ ప్రాంతాలలో 28.1శాతం 5ఏళ్ళ లోపు పిల్లలలో ఎదుగుదల నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం లేదు. గ్రామీణ ప్రాంతాలలో 35శాతం, పట్టణ ప్రాంతాలలో 25.8శాతం ఇదే వయసు పిల్లలలో వయసుకు తగిన బరువులేక బలహీనంగా ఉన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో 72.8 శాతం, పట్టణ ప్రాంతాలలో 64.7శాతం, 6 నుంచి 59 నెలలలోపు పిల్లలలో రక్తహీనత ఉంది. 15%--%19 సంవత్సరాల మధ్య వయసు బాలికలలో గ్రామీణ ప్రాంతాలలో 72.8శాతం, పట్టణ ప్రాంతాలలో 64.7శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. అదే 15%--%-49 సంవత్సరాల మధ్య వయసు మహిళల్లో ఇది వరుసగా 58.9శాతం, 55.2శాతంగా ఉంది.

పదిహేనేళ్ల పైబడిన పురుషులలో మందులు వాడుతున్న మధుమేహ బాధితుల సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో 16.6శాతం ఉంటే, పట్టణ ప్రాంతాల్లో 21.4 శాతంగా ఉంది. స్త్రీలలో ఈ సంఖ్య వరుసగా 13.9 శాతంగా, 18.4శాతంగా ఉంది. ఇదే వయసు పురుషులలో మందులు వాడుతున్న రక్తపోటు బాధితుల సంఖ్య గ్రామీణ ప్రాంతాల్లో 28.9శాతం కాగా, పట్టణ ప్రాంతాలలో 36.8శాతంగా ఉంది. స్త్రీలలో ఈ సమస్య వరుసగా 24.7 శాతం, 29.1 శాతంగా ఉంది.

తగినంత పౌష్టికాహారం లభించకపోవడం, శారీరక శ్రమకు క్రమంగా దూరం కావడం, పెరుగుతున్న మానసిక ఒత్తిడి ఇందుకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. వైవిధ్యమైన ఆహారం అందుబాటులో లేకుండాపోవడం, కేవలం వరి బియ్యం, గోధుమ మాత్రమే ఆహారంలో ప్రధాన పాత్ర పోషించడం దీనికి మరో కారణం. పంటల ఉత్పత్తులలో పెరుగుతున్న విష రసాయనాల వినియోగం కూడా మనుషులు, ఇతర జీవ జాతుల అనారోగ్యానికి ముఖ్యమైన కారణం. విచ్చలవిడిగా వాడుతున్న రసాయనిక ఎరువులు, పురుగుమందులు, కలుపు మందులు ఆహారాన్ని, పర్యావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. రసాయన ఎరువుల వినియోగం పెరగడం వల్ల భూములు నిస్సారం కావడంతో పాటు, మొత్తంగా నీటి వనరులు కూడా కలుషితమైపోయాయి. ముఖ్యంగా యూరియా వాడకం పెరగడం వల్ల భూగర్భ జలాలతో సహా చుట్టూ ఉన్న నీటి వనరులన్నీ విషపూరితమైపోయాయి. నీటిలో పెరిగిన నైట్రైట్ కాన్సర్‌కు కారణమవుతోంది. కాన్సర్ కారకమని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన గ్లైఫోసెట్ లాంటి కలుపు మందు ఇంకా మార్కెట్టులో దొరుకుతూనే ఉంది. వివిధ దేశాలలో నిషేధించిన పురుగు, తెగుళ్ళ మందులను మన రాష్ట్రంలో డీలర్లు యథేచ్ఛగా అమ్ముతూనే ఉన్నారు. రైతులు తెలియక వాడుతూనే ఉన్నారు. కమీషన్ల మోజులో ఉన్న కొందరు వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు వీటి అమ్మకాలను ప్రోత్సహిస్తూనే ఉన్నారు. వ్యవసాయ విశ్వ విద్యాలయం కూడా తాను రూపొందించే 'వ్యవసాయ పంచాంగం' నిండా విష రసాయనాలనే ఇంకా సిఫారసు చేస్తూనే ఉంది.

గ్రామీణ ప్రజలలో కొనుగోలు శక్తి పూర్తిగా తగ్గిపోవడం వల్ల ప్రజల ఆహారంలో వైవిధ్యం లోపించింది. స్థానికంగా పప్పుధాన్యాల, నూనెగింజల, కూరగాయల, పండ్ల ఉత్పత్తి తగ్గిపోవడం వల్ల పౌష్టికాహారం గ్రామీణ ప్రాంతాలలో పూర్తిగా అందుబాటులో లేకుండాపోయింది. పాడి పశువుల సంఖ్య బాగా తగ్గిపోవడంతో పాల పదార్థాల వినియోగం కూడా తగ్గిపోయింది. మాంసం వినియోగం పెరిగినప్పటికీ, కోడిగుడ్ల ఉత్పత్తిలో వినియోగిస్తున్న గ్రోత్ హార్మోన్లు, యాంటి బయాటిక్ ఇంజక్షన్లు మనుషుల ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తున్నాయి. వంట నూనెల తయారీలో, కూరగాయలు, పండ్ల ఉత్పత్తిలో, నిల్వలో వాడుతున్న రసాయనాలు కూడా మనుషుల ఆరోగ్యాలను కబళిస్తున్నాయి.




రాష్ట్రంలో మద్యం వినియోగం బాగా పెరిగింది. సర్వే ప్రకారం పదిహేనేళ్ళు పైబడిన పురుషులలో గ్రామీణ ప్రాంతాలలో 49శాతం, పట్టణ ప్రాంతాలలో 33.9శాతం మంది మద్యం దుర్వ్యసనానికి గురయ్యారు. మహిళలలో ఈ అలవాటు వరుసగా 9శాతం, 2శాతంగా ఉంది. ప్రజల ఆరోగ్యాలను ధ్వంసం చేయడంలో ఈ మద్యం అలవాటు కీలక పాత్ర పోషిస్తున్నది. మరీ ముఖ్యంగా ప్రజలకు సరైన పోషకాహారం లభించని సమయంలో ఈ అలవాటు ఆరోగ్యాలను త్వరగా క్షీణింపచేస్తున్నది. స్త్రీలపై హింసను పెంచుతున్నది. రాష్ట్రంలో వితంతు పెన్షన్లు పొందుతున్న వారి సంఖ్య 2020 డిసెంబర్ నాటికి 14,26,686కు చేరడంలో మగవాళ్ళ మద్యం ఆధారిత అనారోగ్య మరణాలు కూడా ముఖ్య కారణమే. మనుషుల ఆలోచనాశక్తిని చంపేయడంలో మద్యం కీలకమైనది. ఎన్నికల ఫలితాల కోసం, కొన్ని పార్టీల సభల భారీ నిర్వహణ కోసం మద్యం మీద, డబ్బుల పంపిణీ మీద ఆధారపడుతున్నాయి.

ప్రజలలో మద్యం అలవాటు పెరగడానికి రాజకీయ పార్టీలే కారణం. అధికార పార్టీలకు ప్రజలు మత్తులో పడి ఉండటమే సుఖం. పైగా రాష్ట్ర పాలనకు కూడా ఈ మద్యం ప్రియులు తగినంత ఆదాయాన్ని అందిస్తారని ప్రభుత్వాలు నమ్ముతున్నాయి. 2019-2020 జనవరి నాటికి మద్యం ద్వారా వచ్చిన ఆదాయం రూ.12,600 కోట్లు ఉంది. 2020-21 సంవత్సర బడ్జెట్టులో ఈ మొత్తాన్ని రూ.16,000 కోట్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. నిజం చెప్పాలంటే ఇప్పుడు కొనసాగుతున్నది అవినీతి, అప్పులు, మద్యం, ప్రజలపై అన్ని రకాల హింస తదితరాలపై ఆధారపడిన పాలన, అభివృద్ధి నమూనాయే.

ప్రభుత్వాల విధానాలలో మార్పు రాకుండా ఈ పరిస్థితి మార్చడం కష్టం. స్పష్టమైన విధానాలు, ప్రజానుకూల చట్టాల అమలు, శాస్త్రీయ దృక్పథం, ప్రజల సంక్షేమం పట్ల నిబద్ధత, తగినన్ని బడ్జెట్ కేటాయింపులు లేకుంటే పరిస్థితిలో మార్పు రాదు. అధికార పార్టీ రాజకీయ ప్రయోజనాలు, నాయకులు ఆస్తులు పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకోకుండా, ప్రజల ప్రయోజనాల కోసమే విధానాలు, బడ్జెట్లు రూపొందిస్తే మార్పు మొదలవుతుంది. నిరంకుశ పాలననే ప్రస్తుత ప్రభుత్వాలు తమ వైఖరిగా మలచుకున్నాయి. సమాజం మొత్తంగా ఒక నిస్తేజానికి గురై ఉంది. మధ్యతరగతి, బుద్ధిజీవుల వర్గాలు అవకాశవాదం, మతతత్వం, భయంలో కూరుకు పోయి ఉన్నాయి. ఫలితంగా ప్రభుత్వాల పాలనా తీరు, పాలకులు కొనసాగిస్తున్న అభివృద్ధి నమూనా పేద, శ్రమజీవులకు అత్యంత ప్రమాదకరంగా పరిణమించింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం ఈ దాడికి ఎక్కువ గురవుతున్నది.

ప్రజలు మద్యం, పొగాకు అలవాటు నుంచి బయట పడకుండా, వ్యవసాయం విష రసాయనాల నుంచి విముక్తం కాకుండా ప్రజల శారీరక, మానసిక ఆరోగ్యాలు మెరుగు పడవు. ప్రజల నిజమైన జీవనప్రమాణాలు పెరగనప్పుడు, కేవలం పెరిగే సగటు తలసరి ఆదాయాల గురించి మురిస్తే లాభం లేదు. యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగకుండా, సాధారణ ప్రజలకు ఆదాయాలు పెరగకుండా ఆసరా పెన్షన్లు, నిరుద్యోగ భృతిపై మాత్రమే ఆధారపడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామంటే, అది అభివృద్ధే కాదు. పాలకుల ప్రస్తుత అభివృద్ధి నమూనా మారాలన్నా ప్రజలలో ఆలోచనా శక్తి, ప్రశ్నించే స్వభావం, పోరాడే శక్తి పెరగాలి.

# పేదల ఆశాజ్యోతులు, ఆరాధ్యదైవాలు, ఆ వైద్య దంపతులు




- పేద ప్రజలకు దైవ సమానులైన వైద్య దంపతులు
- ఎన్నో ఉచిత వైద్యశిబిరాలు, నామమాత్రపు ఫీజుతో వైద్యసేవలు
- సర్వమిత్ర వ్యాయామశాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు
- ఘనంగా 15 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకలు

**చీరాల(ఒంగోలు) (ప్రజాపాలన) :** శ్రీ సాయి శ్రీజ హాస్పిటల్ పేరుతో, చీరాల–పేరాల ప్రాంతాలలో, వైద్య శాలలను స్థాపించి, పేద, బడుగు, బలహీనవర్గాలకు అందుబాటులో ఉండేలా, అతి నామమాత్రపు ఫీజుతో వైద్య సేవలు అందజేస్తూ, డాక్టర్ జి.వి.పున్నారావు, డాక్టర్ రాధిక దంపతులు ప్రజల మన్ననలు పొందుతూ, పేదల ఆరాధ్యదైవాలు దైవాలుగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. అంతేకాక సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడంలోనూ, పదిమందికి తమ వంతు సహాయం అందజేయడంలోనూ, ఆ వైద్య దంపతులు ముందు ఉంటూ, ప్రజాసేవలోనూ, వైద్య సేవలలోనూ మంచి పేరు సంపాదించారు. రాగాల రాహుల్ వంటి అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ లను తయారు చేసిన శ్రీ సర్వమిత్ర వ్యాయామశాల నిర్వాహకులు, రిటైర్డ్ డి.ఎస్.డి.ఓ, తండ్రి జి.శ్రీనివాస ప్రసాదు ఆశయాలసాధనకు, ఆయన బాటలో నడుస్తూ, తండ్రికి మించి, తండ్రి గర్వపడే తనయునిలా, శ్రీ సర్వమిత్ర వ్యాయామశాల అభివృద్ధికి, తన వంతు తోడ్పాటును అందిస్తూ , శ్రీ పద్మశాలీయ వెల్ఫేర్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ చీరాలశాఖ అధ్యక్షులుగా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చీరాలశాఖ మాజీకార్యదర్శిగా డాక్టర్ జి.వి.పున్నారావు అందజేస్తున్న సేవలు, పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయి. డాక్టర్.పున్నారావు సామాజిక సేవా దృక్పధానికనుగుణంగా, ఆయన సతీమణి డాక్టర్ రాధిక సైతం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రశంసనీయం. పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా వైద్య శాలల నిర్వహించడం అభినందనీయం. వ్యాపారధోరణిలో ప్రైవేట్ వైద్యశాలలునడుస్తున్నా, పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా వైద్యశాలల నిర్వ హించడం అభినందనీయం. వచ్చిన పేషెంట్లను ఆప్యాయంగా పలకరిస్తూ అభిమానంగా, వైద్యసేవలు అందించటం శ్రీ సాయి శ్రీజ హాస్పిటల్ వైద్య సిబ్బంది ప్రత్యేకత. హాస్పిటల్ అధినేత డాక్టర్ జి.వి. పున్నారావు, ఆయన సతీమణి డాక్టర్ రాధిక లు చేసే సామాజిక సేవా కార్యక్రమాల్లో, హాస్పిటల్ లో పనిచేసే సిబ్బంది సైతం ,తమ వంతు పాత్ర పోషించటం నిజంగా అభినందనీయం. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుంటూ, సామాజిక సేవా దృక్పథంతో పదిమందికి సేవ చేస్తున్న విశాల హృదయం ఉన్న వైద్య దంపతుల వద్ద పనిచేస్తూ ఉండటం, తమకు గర్వ కారణంగా ఉందని వైద్య సిబ్బంది



పేర్కొంటూ ఉండటం గమనార్హం.

పద్మశాలీల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి తమ వంతు సేవలు పద్మశాలీల అభ్యున్నతికి, వారి సంక్షేమానికి శ్రీ పద్మశాలీయ వెల్ఫేర్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ద్వారా,తమ వంతు సేవలు అందిస్తూ డాక్టర్ పున్నారావు మంచి పేరు తెచ్చుకున్నారు. అంతేకాకుండా ఏ సంఘాల వారైనా, సంస్థల వారైనా ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాల్లో, ఉచిత వైద్య సేవలు అందించడం, ఈ వైద్య దంపతులు ఉదార స్వభావానికి, నిరాడంబరతకు, గొప్ప మనసుకు నిదర్శనం. ఇటువంటి వైద్యదంపతులు కలకాలం అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల మనస్పూర్తిగా ఆశీర్వదిస్తున్నారు.

దేశ భక్తులకు వేదిక, అంతర్జాతీయ ఖ్యాతి సర్వమిత్ర వ్యాయామ సంఘంకే సొంతం. ఆంధ్ర రత్న దుగ్గిరాల, ప్రగడ కోట య్య తదితర పలువురి దేశ భక్తులకు ఎటువంటి సమావేశాలు నిర్వహించాలన్నా, ఏ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నా సర్వమిత్ర వ్యాయామ సంఘ భవనం వేదికగా మారేది. దేశ భక్తులతో పాటు వ్యాయామం పట్ల ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ ఈ ప్రాంతంలో చేరుకొనే వారు. వరల్డ్ యూత్ ఒలంపిక్స్‌లో వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో 77కిలోల క్యాటగిరీలో మొట్టమొదట భారత దేశానికి కాంస్య పతకాన్ని, కామన్ వెల్త్ గేమ్స్‌లో 85కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాదించిన రాగాల వెంకట రాహుల్ ఈ వ్యాయామ శాల విద్యార్ధియే. రాహుల్ సోదరుడు వరుణ్ సైతం కామన్ వెల్త్ గేమ్స్‌లో 77కిలోల విభాగంలో బంగారు పతకాన్ని సాదించారు. వరుణ్ కూడా ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్ధియే ప్రస్తుతం కడప స్పోర్ట్స్ అధారిటీ రీజనల్ డైరెక్టర్‌గా ఉన్న భాషా మొహిద్దీన్, డిప్యూటీ డైరెక్టర్‌గా రిటైర్డ్ అయిన నారాయణ, దక్షిణ మధ్య రైల్వేలో ప్రస్తుతం వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌గా ఉన్న ఖాదర్ భాషా తదితర ప్రముఖులు అందరూ ఇక్కడ ఓనమాలు నేర్చుకున్న వారే. జిమ్నాస్టిక్స్‌లో నిపుణులు అయిన గుద్దంటి చలపతి తమ సోదరుడు పున్నయ్య సహకారంతో శ్రీ సర్వమిత్ర వ్యాయామ సంఘాన్ని 1919లో స్దాపించారు. వృత్తి రీత్యా రైతు కుటుంబానికి చెందిన గుద్దంటి వేదగిరి కుమారుడు గుద్దంటి పున్నయ్య 18 సెంట్ల స్దలాన్ని వ్యాయామ సంఘానికై చలపతికి అందజేశారు. సంఘంలో కోచ్‌గా చలపతియే ఉంటూ వ్యాయామ శాలను నడిపేవారు. అప్పటి నుండి తరతరాలుగా వారి వంశస్తులే ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఉన్నారు. ప్రస్తుతం వారి వారసులైన రిటైర్డ్ డియస్‌డిఓ జి.శ్రీనివాస ప్రసాదు వ్యాయామ శాలను పర్యవేక్షిస్తున్నారు. అతని కుమారుడు డా॥జి.వి పున్నారావు, కోడలు డా॥రాదికలు సహాయ సహకారాలు అందిస్తూ ఉంటారు.

## రాజుపాలెం మండలంలో
# పంచాయతీలు :16, ఏకగ్రీవాలు: 2




**రాజుపాలెం, ప్రజాపాలన :**

1. రెడ్డిగూడెం సర్పంచిగా షేక్ జరీనా తాజ్ ఏకగ్రీవం(వైసీపీ)
2. ఉప్పలపాడు సర్పంచిగా రమావత్ మేరీబాయ్ ఏకగ్రీవం(వైసీపీ)

ఎన్నికలు జరిగినవి: 14లి

1. బ్రాహ్మణపల్లి సర్పంచిగా ఓర్సు వెంకటపతి గెలుపు (వైసీపీ)(89)
2. చౌటపాపాయపాలెం సర్పంచిగా వల్లాల నాగరాజు గెలుపు(వైసీపీ)(187)
3. బీరవల్లిపాయ సర్పంచిగా పసుపులేటి సాంబశివరావు గెలుపు(వైసీపీ)(54)
4. బలిజేపల్లి సర్పంచిగా గవతగట్ల జ్యోతి గెలుపు(వైసీపీ)(350)
5. దేవరంపాడు సర్పంచిగా పత్తిపాటి దీనమ్మ గెలుపు(వైసీపీ)(36)
6. అంచులవారిపాలెం సర్పంచిగా అంచుల రామాంజనేయులు గెలుపు(వైసీపీ)(102)
7. మొక్కపాడు సర్పంచిగా కనదం భూలక్ష్మీ గెలుపు(టీడీపీ)(203)
8. ఇనిమెట్ల సర్పంచిగా నూర్ బాషా సయ్యద్ హుస్సేన్ గెలుపు (వైసీపీ)(350)
9. కొత్తబోధనం సర్పంచిగా పాశం మహాలక్ష్మమ్మ గెలుపు(వైసీపీ)(1230)
10. కొత్తపాలెం సర్పంచిగా గాలం వెంకటరమణ గెలుపు(వైసీపీ)(20)
11. నెమలిపురి సర్పంచిగా కొర్రకూటి వెంకాయమ్మ గెలుపు(వైసీపీ)(150)
12. అనుపాలెం సర్పంచిగా సానికొమ్ము వెంకటసుబ్బాయమ్మ గెలుపు(వైసీపీ)(520)
13. గణపవరం సర్పంచిగా గనుపల్లి బుల్లిబాబు గెలుపు(వైసీపీ)(42)
14. రాజుపాలెం సర్పంచిగా పులిబండ్ల అశోక్ గెలుపు(వైసీపీ)(275)

## తాబేళ్ల పిల్లలను సముద్రంలోకి వదిలిన మత్స్యశాఖ సబ్ డీఎఫ్ఓ సిహెచ్.నాగభూషణం



**చీరాల(ఒంగోలు) ప్రజాపాలన) :** వేటపాలెం మండలంలోని, రామచంద్రాపురం సముద్రతీరంలో, రామచంద్రాపురం సముద్ర తాబేళ్ళ సంరక్షణా కేంద్రం నుంచి జిల్లా మత్స్యశాఖ అధికారులు 170 తాబేళ్ళ పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ సబ్ డీఎఫ్ఓ సిహెచ్.నాగభూషణం మాట్లాడుతూ, రామచంద్రాపురం సముద్ర తాబేళ్ళ సంరక్షణా కేంద్రంలో, 9తాబేళ్ళ నుంచి 1057 గుడ్లను సేకరించి, పిల్లలను చేయించడం జరిగిందని, వాటిలో 170 తాబేళ్ళ పిల్లలను వదలడం జరిగిందని అన్నారు. సముద్ర తాబేళ్ళు అంతరించకుండా, అటవీ శాఖ, ట్రీ ఫౌండేషన్ సంయుక్తంగా, ఆలీవ్ రెడీ సముద్రతాబేళ్ళను సంరక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రీ ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త ఎస్. చంద్రారెడ్డి, సంరక్షకులు బాలయ్య, వెంకటేష్, మత్స్యకార సంఘం అధ్యక్షులు గోవిందు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దుర్గ గుడి ఉద్యోగులు సస్పెన్షన్..

- ఐదుగురు సూపరింటెండెంట్లు సహా 13 మంది సస్పెన్షన్..
- ఏసీబీ ప్రాథమిక నివేదిక ఆధారంగా దుర్గగుడి ఉద్యోగులపై చర్యలు

**విజయవాడ, ప్రజాపాలన :** దుర్గ గుడిలో పనిచేసే ఐదుగురు సూపరింటెండెంట్ స్థాయి సిబ్బందితో సహా మొత్తం 13 మంది ఉద్యోగులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. గుడిలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించిన అనంతరం అందజేసిన నివేదిక మేరకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గుడి భూములు, షాపుల లీజు వ్యవహారాలతో పాటు అన్నదానం, దర్శనాల టికెట్ల అమ్మకం, అమ్మవారి చీరల వ్యవహారాల్లో భారీగా అక్రమాలు జరిగినట్లు ఏసీబీ అందించిన ప్రాథమిక సమాచారం మేరకు ఏడు రకాల విభాగాల్లో పనిచేసే సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాల్సిందిగా ఆలయ ఈవో సురేష్‌బాబును ఆదేశిస్తూ దేవదాయ శాఖ ప్రత్యేక కమిషనర్ అర్జునరావు ఉత్తర్వులిచ్చారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

## కలెక్టర్ ను సన్మానించిన కార్యదర్శిల సంఘం



**విజయవాడ,ప్రజాపాలన :**జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా నిర్వహించడంతో కలెక్టర్ ను ఈ రోజు క్యాంపు కార్యాలయంలో కృష్ణా జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించటము జరిగింది. తదుపరి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు అదే విధంగా ఎన్నికల సమయంలో తాము ఖర్చు పెట్టిన డబ్బులు కూడా ప్రస్తావించగా కలెక్టర్ సానుకూలంగా స్పందింస్తూ ఎన్నికల్లో కార్యదర్శులు, గ్రామపంచాయతీ ఉద్యోగులు సమర్థవంతంగా విధులు నిర్వహించారని అభినందనలు తెలిపారు. అదేవిధంగా తక్షణమే పంచాయతీ లకు ఎన్నికల ఖర్చులు విడుదల చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి వారిని ఆదేశించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో పార్లమెంట్, అసెంబ్లీ, ఎం ఎల్ సి, గ్రామపంచాయతీ , ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. త్వరలో జెడ్ పి టి సి,ఎమ్ పి టి సి ఎన్నికలు కూడా జరుగనున్నందున అన్ని ఎన్నికలు నిర్వహించిన ఏకైక కలెక్టర్ గాఇంతియాజ్ ఘనత సాధించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబు, జిల్లా సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, రాష్ట్ర సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వై వి డి ప్రసాద్, జి టి వి రమణ, జిల్లా సంఘ కార్యదర్శి ఆంజనేయులు, బస్వలింగేశ్వర రావు, కోటేశ్వరరావు, మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్, అవేర్‌నెస్ చాలా అవసరం

## –గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ దినేష్ కుమార్




**గుంటూరు. ప్రజాపాలన :** గుంటూరు లో కలెక్టరేట్ ఆవరణలో ఉన్న యస్.ఆర్ .శంకరన్ సమావేశ మందిరంలో గుంటూరు రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఈ. మీరా ప్రసాద్ అధ్యక్షుతన 32వ జాతీయ రహదారిభద్రతా వలెడిక్టరీ ఫంక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ దినేష్ కుమార్ రోడ్డు భద్రతలో భాగంగా రోడ్డు సేఫ్టీ నాలుగు “ఈ” ల గురించి తెలుపుతూ మొదటి అంశం ఎడ్యుకేషన్,మరియూ అవర్నెస్ రెండవ ఇంజినీరింగ్, మూడవది ఎన్ఫోర్స్మెంట్ నాలుగోది ఎమర్జెన్సీ గురించి వివరించారు. దీనిలో భాగంగా మొదటి అంశంపై నెల రోజులు ప్రజల్లో అవగాహన కలిపించిన రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజకి రాష్ట్ర ప్రభుత్వాము తరుపున జాయింట్ కలెక్టర్ దినేష్ కుమార్ మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ ఒక మహిళ గా నేను స్వచ్ఛందముగా రోడ్డు భద్రతా కార్యక్రమాలను నిర్వహించినదుకు నన్ను గుర్తించిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని ఈ ప్రభుత్వం మహిళలను, మహిళా సేవలను గుర్తించే ప్రభుత్వం అని,జాయింట్ కలెక్టర్ సూచనలు మేరకు మా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ తరుపున ప్రజల్లో వాహనదారులలో రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ను సెంట్రల్ మోటారు వాహనాల చట్టం 1989 రూల్ నెంబర్ 31 ప్రకారం రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ద్వారా తెలియ జేస్తాము అని తెలిపారు. అనతరము నేను గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ నాన్ ఆఫీసియో సభ్యులు గా నా బాధ్యత ప్రకారం 32వ జాతీయ రహదారి నెల లో భాగంగా ఒక నెలరోజుల పాటు నిర్వహించిన రిపోర్టు కాపీలను చైర్మన్ గారికి మరియూ గుంటూరు జిల్లా రహదారి భద్రతా కమిటీ ఆఫీషల్ సభ్యులకు అందజేయడం జరిగింది అని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ పద్మజ పేర్కొన్నారు.



# బాపట్ల కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన రెజ్లింగ్ జిల్లాస్థాయి పోటీలు



**బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి :** బాపట్ల కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన రెజ్లింగ్ జిల్లాస్థాయి పోటీలు జరిగాయి.

ఈ పోటీలలో అండర్ 23 నుండి 30 మందికి గాను 14 మంది ఎంపికయ్యారు. అండర్ 15 నుండి 50 మందికి గాను 30 మందిని ఈ నెల 26 నుండి 28 తేదీన కర్నూల్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామని కార్యదర్శి పి. వెంకయ్య తెలిపారు .కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. యల్ స్వరూప్ ఎన్. సి.సి. లెఫ్టినెంట్ మణిక్యరావు ,కోచ్ నూర్ జహన్, కోచ్ రత్నరాజ్ పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాణానికి కృషి చేసిన శ్రీమద్విరాట్ పోతులూరి
## మంత్రి కొడాలి నానికి పురోహితుల ఆశీర్వచనం



**గుడివాడ,ప్రజాపాలన :** కాల జ్ఞానాన్ని బోధించిన యోగి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి సమసమాజ నిర్మాణానికి కృషి చేశారని రాష్ట్ర పౌరసరఫరాలు , వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు ( నాని ) కొనియాడారు . మంగళవారం స్థానిక రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని కృష్ణాజిల్లా పురోహిత పరిషత్ గౌరవ సలహాదారులు బ్రహ్మశ్రీ కందేపు వీరభోగ వసంతరాయశర్మ , కోశాధికారి బ్రహ్మశ్రీ చుండూరు ఆనంద్ కుమార్ , సహాయ కార్యదర్శి బ్రహ్మశ్రీ కందేపు భానుహనుమత్ శాస్త్రి , కార్యవర్గ సభ్యులు బ్రహ్మశ్రీ పెట్ల బాలాచారి , బ్రహ్మశ్రీ చందలూరి కాంతారావు , బ్రహ్మశ్రీ జుజ్జూరి భాస్కరరావు , బ్రహ్మశ్రీ చందలూరి ఫణికుమార్లు కలిశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని టీటీడీ కళ్యాణ మండపంలో ఈ నెల 25 వ తేదీ ఉ దయం 9.45 గంటలకు శ్రీవిరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ సహిత శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబా సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జగత్ కల్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ రాష్ట్రంలోని ముఖ్య పట్టణాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు . పురోహిత పరిషత్ , గుడివాడ పట్టణ , పరిసర ప్రాంత పురోహితులు ఈ కళ్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుతున్నారని చెప్పారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలంటూ మంత్రి కొడాలి నానిని ఆహ్వానించారు . అలాగే పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మశ్రీ కందుకూరి వెంకట గోవిందేశ్వరశర్మ , ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ అరికట్ల గోవర్ధనశాస్త్రి , కోశాధికారి బ్రహ్మశ్రీ ఆలూరి సుబ్రహ్మణ్యశర్మ , రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి బ్రహ్మశ్రీ ఇడమకంటి జనార్ధన శివాచార్య విచ్చేస్తున్నారని చెప్పారు . కళ్యాణోత్సవానికి పూజా సామాగ్రిని నిర్వహణ కమిటీ సమకూరుస్తుందని చెప్పారు . అనంతరం మంత్రి కొడాలి నానిని పురోహితులు మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు.

# రెంటికి చెడ్డరేవడిలా కమల దళం

**విజయవాడ, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :** ఏపీలో తెరపైకి వస్తున్న పలు రకాల సమస్యలు రాష్ట్ర బీజేపీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. అటు బడ్జెట్ నుంచి ఇటు స్టీల్ ప్లాంట్ వరకు అందరూ కేంద్రం తీరుపై భగ్గుమంటున్నారు. వాటికి సమాధానం చెప్పలేక.. సర్దిచెప్పుకోవడానికి రాష్ట్ర కమలం నేతలు చేస్తున్న ప్రయత్నాలు విఫలం అవుతున్నాయి. స్టీల్ ప్లాంట్ విషయంలో తమ వద్దకు వచ్చిన ఏపీ నేతల కు ఏం చెప్పారు..నేతల తీరుపై ఢిల్లీ పెద్దలు ఎందుకు మండిపడుతున్నారు అన్న దాని పై ఆసక్తికర విషయాలు వెలుగులో కొస్తున్నాయి.సోము వీర్రాజు రాష్ట్ర అధ్యక్షుడైన తరువాత కొన్ని కార్యక్రమాలతో దూకుడుగా ముందుకు వెళ్లారు. అయితే ఈ క్రమంలో ఆయన అందరినీ కలుపుకు వెళ్లడం లేదనే చర్చ మొదలైంది. తరువాతి కాలంలో కొందరికి ప్రాధాన్యం ఇవ్వకపోవడం, మరికొందరికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం వంటివి పార్టీలో అగ్గిరాజేశాయి. దీంతో రాష్ట్రంలో పార్టీ పోకడలపై ఢిల్లీకి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెళ్లాయట. రాష్ట్రంలో పలు అంశాల్లో బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై పెద్దలు అసంతృప్తిగా ఉన్నారని సమాచారం. తమకు వచ్చిన ఫీడ్ బ్యాక్, ఫిర్యాదులపై ఆరా తీసినట్టు తెలుస్తోంది.ప్రత్యేక హోదా, పోలవరం నిధులు వంటి సమస్యలు పెండింగ్ లో ఉండగానే.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం బీజేపీని మరోసారి ఇరుకునపడేసింది. ప్లాంట్ విషయంలో వచ్చే కష్టాన్ని, నష్టాన్ని ముందే గ్రహించిన పార్టీ నేత మాధవ్ వెంటనే రంగంలోకి దిగి కేంద్ర పెద్దలను కలిశారు. నిర్మాలా సీతారామన్ తో సహా ముఖ్యులను కలిసి స్టీల్ ప్లాంట్ విషయంలో పలు ప్రతిపాదనలు అందజేశారు. అయితే ఇక్కడ ఉద్యమం తీవ్రత పెరగడంతో.. ఏపీ నుంచి ముఖ్యనేతల బృందం అంతా కలిసి ఢిల్లీ ఫ్లైట్ ఎక్కక తప్పలేదు.సోము వీర్రాజు నేతృత్వంలోని మఖ్యనేతలు.. ఉక్కుశాఖ మంత్రితో పాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డాను కలిశారు. ఆ తరువాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా తోనూ కొద్దిసేపు మాత్రమే భేటీ కాగలిగారు. అయితే వీరు వెళ్లిన ప్రతిచోటా ఈ బృందానికి తీవ్ర నిరాశే ఎదురైందని సమాచారం. పెట్టుబడుల ఉపసంహారణ విషయంలో కేంద్ర ఒక పాలసీ డెసిషన్ తీసుకుందని..ఇలా ప్రతి అంశానికి అడ్డుచెబితే కుదరదని తేల్చి చెప్పారట. పైగా రాష్ట్ర పార్టీపై వస్తున్న ఫిర్యాదులు, పోకడలపై ఢిల్లీ పెద్దలు కూడా అసహనంతో ఉన్నారట. దీంతో స్టీల్ ప్లాంట్ కోసం ఢిల్లీ వెళ్లిన వారికి పెద్ద క్లాస్ వడినట్లు పార్టీలో చర్చ జరుగుతుంది.అందరూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంవైపే వేలెత్తి చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో దీన్ని కవర్ చేసుకునే పనిలో పడ్డారు రాష్ట్ర బీజేపీ నేతలు. అసలు స్టీల్ ప్లాంట్ అమ్ముతున్నట్లు ఎవరు చెప్పారంటూ ఎదురుదాడి మొదలు పెట్టారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై చిన్న ట్వీట్‌కే ఎందుకింత రచ్చ చేస్తున్నారంటున్న బీజేపీ నేతలు.. మీరెందుకు ఢిల్లీ వెళ్లారు అంటే మాత్రం చాలా అంశాలే ఉన్నాయంటున్నారు. అయితే స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం ఏం చెప్పింది అనేది మాత్రం స్పష్టం చెయ్యలేకపోతున్నారు. మొత్తంగా చూసుకుంటే ఢిల్లీ టూర్ అంతా సాఫీగా సాగలేదని ఏపీ బీజేపీ నేతల మధ్య చర్చ జరుగుతోంది.

# గుంటూరు టీడీపీలో నిస్తేజం

**గుంటూరు, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన):** రాజధాని జిల్లా గుంటూరులో దూకుడు ప్రదర్శిస్తున్న ప్రధాన ప్రతిపక్షం టీడీపీ అనుకున్న విధంగా వ్యూహాలు ప్రదర్శించలేక పోతోందనే టాక్ వినిపిస్తోంది. కొందరు నాయకులు అనుసరిస్తున్న వ్యవహారంతో పార్టీ కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో పట్టు కోల్పోతోందనే టాక్ వినిపిస్తోంది. బాపట్ల, మాచర్ల, మంగళగిరి, నరసారావుపేట లాంటి నియోజకవర్గాల్లో రెండు దశాబ్దాలుగా పార్టీ జెండా ఎగరడం లేదు. ఇక గుంటూరు నగరంలో తూర్పు నియోజకవర్గంలో కూడా పార్టీ పరిస్థితి రెండు దశాబ్దాలుగా దీనస్థితిలో ఉంది. ఇక్కడ టీడీపీ జెండా మోసే నాయకులు కనిపించడం లేదు. చిత్రమైన విషయం ఏంటంటే.. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం.. ఈ నియోజకవర్గానికి కూత వేటు దూరంలోనే ఉండడం. దీంతో ఈ కార్యాలయానికి నిత్యం పార్టీ పెద్దలు వస్తూనే ఉంటారు.అయినా.. తూర్పు నియోజకవర్గంపై ఎవరూ దృష్టి పెట్టడం లేదు. గతంలో పార్టీకి సేవ చేసి.. రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన లాల్ జాన్ బాషా వారసులు ఇక్కడ నుంచి జెండా ఎగరేయాలని గత ఎన్నికల సమయం లోనే కోరారు. అయితే అప్పట్లో కారణాలు ఏవైనా.. వారికి అవకాశం ఇవ్వలేదు. ఇక, ఇక్కడి పరిస్థితి చూస్తే.. 1999 నుంచి పార్టీ గెలిచింది లేదు. వరసుగా నాలుగు సార్లు టీడీపీ ఓడిపోయింది. 2009లో లాల్ జాన్ భాషా సోదరుడు జియావుద్దీన్ భయంకరంగా ఓడిపోవడంతో పాటు మూడో స్థానంలో నిలవడంతో చంద్రబాబు ఆ కుటుంబాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారు. 2009లో మస్తాన్ వలీ కాంగ్రెస్ టికెట్‌పై విజయం దక్కించుకున్నారు. ఇక, రాష్ట్ర విభజన నేపథ్యంలో ఇక్కడ కాంగ్రెస్ హవా తగ్గి కాంగ్రెస్ ఓటు బ్యాంకు మొత్తం వైసీపీకి అనుకూలంగా మారిపోయింది.దీంతో 2014, 2019 ఎన్నికల్లో ముస్తాఫా వైసీపీ టికెట్‌పై విజయం సాధించారు. ఇటీవల కాలంలో ముస్తఫాపై వ్యతిరేకత వస్తోంది. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనా.. ఆయన ఇక్కడి కనీసం అవసరాలు తీర్చడం లేదని ముస్లిం సామాజిక వర్గమే ఆరోపిస్తోంది. తూర్పులో ప్రధానమైన సమస్య నీటి ఎద్దడి. దీనిని తీర్చాలని ఎన్నికల సమయంలో నేతలకు ఇక్కడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక ట్రాఫిక్ , డ్రైనేజ్ సమస్య కూడా తీవ్రంగా ఉంది. అయితే.. ఏ ఒక్కరూ కూడా ఈ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడం లేదు. దీంతో ముస్తాఫాపై వ్యతిరేకత పెరుగుతోంది.కేబినెట్ మార్పుల్లో అయినా మంత్రి పదవి రాదా ? అన్న ఆశతో ఆయన ఉన్నారు. మరి ఈ సమయంలో ఈ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు టీడీపీ ప్రయత్నిం చకపోవడం. లాల్‌జాన్ బాషా వారసులను కూడా ప్రోత్సహించకపోవడంతో ఈ నియోజకవర్గాన్ని టీడీపీ వదిలేసుకుందా ? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు పార్టీ కార్యకర్తలు. పార్టీ ఇన్‌చార్జ్‌గా గత ఎన్నికల్లో పోటి చేసిన మహ్మద్ నసీర్ ఉన్నా ఆయన ఓ ఎమ్మెల్యే స్థాయి వ్యక్తేనా ? అన్న సందేహాలు జిల్లా పార్టీ నేతలకే ఉన్నాయి. మరి చంద్రబాబు ఇప్పటికైనా గుంటూరు తూర్పుపై దృష్టి పెడితే 2024లో అయినా టీడీపీ ఇక్కడ గెలవకపోయినా గట్టి పోటీ ఇవ్వొచ్చు..!

# సబ్బం ఫ్యూచర్ ఏంటీ



**విశాఖపట్టణం, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :** సబ్బం హరి. మాజీ ఎంపీగా విశాఖ వాసులకు తెలుసు. ఆయన పాతికేళ్ల క్రితం విశాఖ మేయర్ గా కూడా పనిచేశారు. రాజకీయ విశ్లేషకుడిగా కూడా అవతారం ఎత్తిన హరి జోస్యాలు కూడా బాగానే చెబుతారు. తనకు తాను అధికుడిని అని భావించుకుంటారని కూడా ఆయన మీద విమర్శలు ఉన్నాయి. ఇక కాంగ్రెస్ పని అయిపోతే వైసీపీలో చేరి అక్కడ కూడా ఇమడలేని సబ్బం హరికి 2019 ఎన్నికల్లో చంద్రబాబు భీమిలీ వంటి స్ట్రాంగ్ బేస్ ఉన్న చోట ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి నిలబెట్టారు. అయితే సరైన ప్రచారం చేసుకోకపోవడం వల్లనే సబ్బం హరి ఓడిపోయారని ఇప్పటికీ భీమిలీ తమ్ముళ్ళు చెబుతారు.ఇక సబ్బం హరి మాటలు కోటలు దాటుతాయని కూడా విమర్శలు ఉన్నాయి. ఆయన తాజాగా భీమిలీ టీడీపీ నేతల మీటింగులో మాట్లాడుతూ తాను చంద్రబాబు బతిమాలితేనే గత ఎన్నికల్లో పోటీ చేశానని చెప్పడంతో షాక్ తినడం తమ్ముళ్ళ వంతు అయిందిట. తనకు ఎమ్మెల్యేగా పోటీ చేయడం ఇష్టం లేకపోయినా బలవంతంగా పోటీ చేశానని ఆయన అంటున్నారట. మరి అంత బాధ ఉన్నపుడు వద్దు అనేస్తే ఆ టికెట్ మరొకరికి దక్కేది కదా అని తమ్ముళ్ల వాదనగా ఉంది. ఇక సబ్బం హరి పేరుకు భీమిలీ వాసిగా ఉన్న ఆయన నివాసం, రాజకీయం అంతా కూడా విశాఖలోనే సాగుతోంది. అయినా సబ్బం హరిని చంద్రబాబు భీమిలీ పార్టీ ఇంచార్జిగా నియమించారు.ఏ పున్నమికో అమావాస్యకో సబ్బం హరి చుట్టపు చూపుగా నియోజకవర్గానికి వస్తున్నారు అన్నది భీమిలీ తమ్ముళ్ల ప్రధాన ఆరోపణ. సబ్బం హరి తనకు భీమిలీ బాధ్యతలు బాధలు ఇష్టం లేదని చెప్పకనే చెబుతున్నారు. ఆయనను పట్టుకుని ఇంచార్జి వంటి కీలకమైన పదవిలో కూర్చోబెడితే పార్టీ బాగుపడేది ఎపుడు, ఎలా అని తమ్ముళ్ళు అధినాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇక గతంలో భీమిలీ టికెట్ కోసం పోరాడి రెబెల్ గా కూడా ఎమ్మెల్యే బరిలో నిలిచిన మాజీ ఎంపీపీ, బలమైన కాపు సామాజికవర్గానికి చెందిన కోరాడ రాజబాబుకు ఇంచార్జి పదవిని ఇవ్వాలని తమ్ముళ్ళు కోరుతున్నారుట. భీమిలీలో ఆ సామాజికవర్గం జనాభా ఎక్కువగా ఉందని, వరసగా నాలుగు ఎన్నికల నుంచి వారే గెలుస్తున్నారని కూడా చెబుతున్నారు.ఇక విశాఖ సౌత్ నుంచి మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వైసీపీలోకి చేరిపోయారు. దాంతో మత్స్యకార వర్గం ఎక్కువగా ఉన్న భీమిలీ నుంచి ఇంచార్జిగా వారికే చాన్స్ ఇవ్వాలని కూడా మరో డిమాండ్ వస్తోందిట. భీమిలీ పట్టణ టీడీపీ ప్రెసిడెంట్ గంటా నూకరాజును ఈ పదవిలో నియమించాలని కూడా మరో వైపు కోరుతున్నారు. ఇలా భీమిలీలో ఇంచార్జి పదవిని యువకుడికీ, బలమైన సామాజిక వర్గం వారికి ఇస్తే బాగుంటుందని తమ్ముళ్ళు సూచిస్తున్నారు. సబ్బం హరిని మాత్రం కొనసాగించవద్దు అని విన్నపాలే పెద్ద ఎత్తున వెళ్తున్నాయట. మరి బాబు కంటే తానే ఎక్కువ అన్నట్లుగా సబ్బం హరి చేస్తున్న రుబాబుని భరించలేమని కూడా అంటున్నారుట. చూడాలి మరి హరికిరిని బాబు ఎలా

# రాజకీయ గురు చుట్టూ రాజకీయం

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :** విశాఖపట్నంలో స్టీల్ ప్లాంట్ గురించి చెప్పుకుంటారు. బీచ్ గురించి కూడా మాట్లాడుకుంటారు. ఇక ఆధ్యాత్మికంగా చూడాలంటే పెందుర్తిలో ఉన్న శ్రీ శారదాపీఠం ఆశ్రమం గురించి కూడా చెప్పుకుంటారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామిజీకి భక్తులు ఎక్కువ. అంతకు మించి రాజకీయ భక్తులు ఇంకా ఎక్కువ. స్వామిజీ కూడా మిగిలిన వారి మాదిరిగా కాకుండా రాజకీయాల మీద ఎప్పటికపుడు బాగానే స్పందిస్తారు. పైగా దేశవ్యాప్తంగా ఆయనకు రాజకీయ నేతలతో పరిచయాలు కూడా ఉన్నాయి.పెందుర్తి శారదాపీఠానికి ఆధ్యాత్మిక పరిమళాలతో పాటు మరెంతో రాజకీయ ప్రాముఖ్యత కూడా ఉంది. ఇక్కడకు ఎందరో రాజకీయ పెద్దలు వచ్చి వెళ్తూంటారు. ఇక దివంగత ప్రధాని పీవీ నరసింహారావు లాంటి వారి నుంచి ఎందరో ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు కూడా ఈ పీఠాన్ని సందర్శించి స్వామిజీ ఆశీస్సులు అందుకున్నారు. ఇక శారదాపీఠం రెండళ్ల నుంచి మరో విధంగా కూడా ప్రాచుర్యం పొందింది. అదేంటి అంటే తెలంగాణాలో కేసీయార్ ని రెండవమారు సీఎం చేయడానికి స్వామిజీ చేసిన రాజశ్యామల యాగం బాగా ఉపయోగపడిందని పెద్ద ఎత్తున ప్రచారంలో ఉంది. అలాగే ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్ గెలవడానికి ఆయన కోసం కూడా స్వరూపానందేంద్ర స్వామిజీ పీఠంలో రాజశ్యామల యాగం చేశారు. దీంతో దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకుల చూపు ఈ పీఠం మీద పడింది అంటున్నారు ఇక కొద్ది నెలలలో ఎన్నికలు జరగబోతున్న తమిళనాడులో డీఎంకే పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈసారి అధికారంలోకి రావాలనుకుంటోంది. ఇప్పటికి రెండు తడవలుగా ఓడిన డీఎంకేకి ఇవే చివరి అవకాశంగా చెప్పుకుంటున్నారు. దాని కోసం స్టాలిన్ అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇపుడు ఆయన ఆధ్యాత్మిక బాట కూడా పట్టారని అంటున్నారు. ఈ మధ్యనే స్టాలిన్ సతీమణి రహస్యంగా పీఠాన్ని సందర్శించి స్వరూపానందేంద్ర స్వామిజీ ఆశీస్సులు తీసుకున్నారని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. స్టాలిన్ ఎన్నికల్లో గెలవాలని ఆ విధంగా ఆధ్యాత్మిక బలం తమకు దక్కాలని ఆమె కోరుకున్నట్లుగా తెలుస్తోంది.ఇదిలా ఉండగా మరో వైపు ఉత్తరప్రదేశ్ లో సమాజ్ వాదీ పార్టీ దారుణంగా దెబ్బ తిని ఉంది. మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ కూడా 2022లో జరిగే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావాలని పరితపిస్తున్నారు. ఆయన కూడా శారదాపీఠం గురించి విన్నారని, తొందరలో స్వరూపానందేంద్ర స్వామిజీ ఆశీస్సుల కోసం రావాలనుకుంటున్నారని కూడా అంటున్నారు. మొత్తానికి చూస్తే స్వామిజీ కోసం ఇతర రాష్ట్రాలకు చెందిన వారు అంతా క్యూ కడుతున్నారు. తమకు అధికార వైభోగం దక్కేలా ఏవైనా పూజలు చేయాలని కూడా గట్టిగా కోరుకుంటున్నారుట. ఈ పరిణామాలన్నీ చూస్తూంటే శారదాపీఠం రాజకీయంగా కూడా కీలకంగా దేశంలో మారుతోంది అని అర్ధమవుతోంది.

# బెంగాల్‌పై సీబీఐ గురి

**కోల్ కత్తా, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన) :** బెంగాల్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిచి తీరాలనుకుంటున్న భారతీయ జనతా పార్టీకి సీబీఐ కూడా తన వంతు సాయం అందిస్తోంది. గత నాలుగైదేళ్ల కాలంలో అనేక కేసులతో తృణమూల్ కాంగ్రెస్ నేతల్ని భయపెట్టిన సీబీఐ? ఎన్నికల ముందు వచ్చే సరికి.. వారందర్నీ బీజేపీలో చేరేలా చేయడంలో సక్సెస్ అయింది. శారదా చిట్స్ సహా అనేకానేక కేసుల్లో సీబీఐ విచారణ ఎదుర్కొంటున్న వారు ఇప్పుడు కమలం నీడలో సేదతీరుతున్నారు. వారి విషయంలో బీజేపీ యూటర్న్ తీసుకుంది. చర్యల గురించి ప్రస్తావించడం లేదు. అయితే సీబీఐ మాత్రం ఆగడం లేదు. బీజేపీలో చేరిన వారిని వదిలేసి.. ఇతర టార్గెట్లపై దృష్టి పెట్టింది. తాజాగా మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీతో పాటు ఆయన భార్యకు నోటీసులు జారీ చేసింది. కోల్‌కతాలోని అభిషేక్ బెనర్జీ ఇంటికి వెళ్లిన సీబీఐ బృందం, కోల్ స్కామ్ కేసులో దర్యాప్తుకు సహకరించాలని ఆయన భార్య రుజిరా బెనర్జీకి నోటీసులు ఇచ్చింది. ముందుగానే ఆమెకు సమన్లు జారీ చేసి సీబీఐ ఆఫీసుకు పిలిపిస్తారన్న ప్రచారం జరుగుతోంది. బొగ్గు గనుల్లో అవకతవకలు జరిగాయని మూడు నెలల కిందటే సీబీఐ కేసు నమోదు చేసి తృణమూల్ నేతలపై గురి పెట్టింది. తమను భయపెట్టడానికి బీజేపీ సీబీఐని వాడుకుంటుంటోందని మండిపడుతోంది. ఇప్పటికే సీబీఐని బీజేపీ మిత్రపక్షంగా విపక్ష పార్టీలు సెటైర్లు వేస్తూంటాయి. రెండు రోజుల కిందట అభిషేక్ బెనర్జీ .. కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై దాఖలు చేసిన ఓ పరువు నష్టం కేసులో హాజరు కావాలని కోర్టు షాను ఆదేశించింది. ఆధారాలు లేకుండాతనపై ఆరోపణలు చేశారని అభిషేక్ బెనర్జీ అమిత్ షాపై పిటిషన్ వేసారు. బెంగాల్‌లోని ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు అమిత్ షాకు సమన్లు చేసిన మరుసటి రోజే సీబీఐ అభిషేక్ బెనర్జీకి నోటీసులు జారీ చేసింది. దేశంలో ఎక్కడ గెలవాలనుకుంటే అక్కడ బీజేపీ ముందుగా సీబీఐని పంపుతుంది. అక్కడ ఉన్న పార్టీలను.. నేతలపై సీబీఐ రెయిడ్ చేస్తుంది. దాంతో వారు బీజేపీలో చేరిపోతారు. దాంతో బీజేపీ బలం పుంజుకుంటుంది. వారు చేసిన నేరాలన్నీ మరుగున పడిపోతాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి బెంగాల్ వరకూ.. అన్ని చోట్లా అదే జరుగుతోంది.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న కార్మికులుకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క సంఘీభావం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నిర్మించిన స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే ఊరుకునేది లేదని విమలక్క ప్రతిఘటించారు విశాఖ స్టీల్ ప్లాంట్ వైజాగ్ ప్రజలకే కాదు రెండు రాష్ట్రాల గుండెచప్పుడు ఒకప్పుడు గ్రామం ఇప్పుడు మహానగరం విశాఖ స్టీల్ ప్లాంట్ ఈ మార్పు విశాఖ విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వలెనే వచ్చింది ఇటువంటి ఆధునిక ప్రభుత్వ పరిశ్రమలు నిర్వీర్యం చెయ్యాలి చుస్తే ఉద్యమం తప్పదు ప్రైవేటీకరణ అనే మాట ఉపసంహరించుకోకపోతే రెండు తెలుగు రాష్ట్రల ప్రజలు అన్ని సంఘాలు, మేధావులు, ఉద్యోగులు, కార్మిక విద్యార్థి ఉద్యమ మహిళా సంఘాలు కలిసి సాధించుకునే వరకు ఎంతవరకు కైనా పోరాడుతాం కలిసి సాధించుకుంటాం ఈ కార్యక్రమం లో కార్మిక నాయుకులు, బూసి వెంకటరావు, వై టి, దాస్, మంత్రి రాజశేకర్, ఆదినారాయణ, బోసుబాబు, ములకలపల్లి పెంటారావు, స్టీల్ ఉద్యోగులు కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు




# పిటీషన్లుపై పిటీషన్లు

**విజయవాడ, ఫిబ్రవరి 23 (ప్రజాపాలన) :** పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఇక మున్సిపల్, పరిషత్ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. మున్సిపల్ ప్రక్రియ కూడా ప్రారంభమయింది.

ఎక్కడ ఆగిందో అక్కడి నుంచే ప్రారంభిం చాలని ఎన్ఈసీ నిర్ణయించారు. పరిషత్ ఎన్నికల విషయంలోనూ అదే నిర్ణయం తీసుకున్నారు.కానీ రాజకీయ పార్టీలు ఈ విషయంలో అసంతృప్తికి గురయ్యాయి.

మొదటి విడత జరిగిన ఎన్నికల్లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని .. కనీసం నామినేషన్లు కూడా వేయనివ్వలేదని.. అంతే కాకుండా.. నోటిఫికేషన్ ఇచ్చి ఏడాది అవుతుందని ఇప్పుడా ప్రక్రియ కొనసాగించడం కరెక్ట్ కాదని కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యాయి. తెలుగుదేశంతో పాటు జనసేన కూడా పిటిషన్లు దాఖలు చేసింది.

విచిత్రం ఏమిటంటే పరిషత్ ఎన్నికల విషయంలో ఏకగ్రీవాల విషయంలో విచారణ జరపాలని ఎన్ఈసీ ఇచ్చిన ఉత్తర్వులపై ప్రభుత్వం హైకోర్టుకు వెళ్లింది. ప్రభుత్వ వాదనకు కాస్త మద్దతుగా హైకోర్టు తీర్పు వచ్చింది. ఫామ్ -10 ఇచ్చిన చోట విచారణ వద్దని ఆదేశించింది. ఇప్పుడు రాజకీయ పార్టీలన్నీ? అసలు కొత్త నోటిఫికేషన్ కావాలని .. పాత నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతున్నాయి. కోర్టు కూడా ఎన్నికల వివాదాల విషయంలో మధ్యే మార్గంగా ఉత్తర్వులు ఇవ్వడానికి ఎక్కువగా ఆసక్తి చూపిస్తోంది. ఒక్క వైసీపీ మినహా అన్ని రాజకీయ పార్టీలు పాత నోటిఫికేషన్ రద్దు చేసి ..కొత్తగా ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని కోరుతున్నాయి. ఈ పిటిషన్లపై విచారణలో ఒక వేళ ఎన్ఈసీ కూడా తన అభిప్రాయం అదేనని కోర్టుకు చెబితే? ప్రభుత్వానికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. కోర్టుల్లో ఈ పిటిషన్లన్నీ పరిష్కారం అయితేనే ఎన్నికలు జరగడానికి అవకాశం ఉంది. లేకపోతే? వాయిదాలు పడినా ఆశ్చర్యం లేదంటున్నారు

# 25 నుంచి బాబు కుప్పం టూర్



**తిరుపతి, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :** తెలుగు దేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పంలో పర్యటించనున్నారు. ఈ నెల 25, 26, 27 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన ఫిక్స్ అయ్యింది. కుప్పం, శాంతిపురం, గుడిపల్లి, రామకుప్పంలో చంద్రబాబు పర్యటించనున్నారు. కుప్పం నియోజకవర్గం దశాబ్దాల కాలంగా చంద్రబాబు కంచుకోటగా పేరుపొందింది. 1989 నుంచి 2019 అసెంబ్లీ ఎన్నికల వరకు అప్రతిహతంగా చంద్రబాబు ఆ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుస్తున్నారు. కనీసం నామినేషన్ కూడా వేయడానికి కూడా చంద్రబాబు వెళ్లకుండానే అక్కడి ప్రజలు గెలిపించుకుంటూ వస్తున్నారు. ఆయన కుప్పం నియోజకవర్గ పరిధిలో ఈ నెల 17న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ ఘోరపరాజయం చవిచూసింది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 89 గ్రామ పంచాయతీల్లో కేవలం 14 చోట్ల మాత్రమే టీడీపీ మద్దతుదారులు విజయం సాధించారు. చంద్రబాబు సొంత నియోజకవర్గంలో ఏకంగా 74 గ్రామాల్లో వైసీపీ మద్దతుదారులు సర్పంచ్‌లుగా గెలిచారు. చంద్రబాబు సొంత నియోజకవర్గంలో ఇంతటి అఖండ విజయం సాధిస్తామని అధికారపక్షం కూడా ఊహించలేదు. ఇంత ఘోర ఓటమి చవిచూసిన తర్వాత చంద్రబాబు.. కుప్పం నియోజకవర్గ పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ధైర్యం చెప్పారు. ఈ వైఫల్యానికి అధికార పార్టీ చేసిన రౌడీయిజం, విచ్చలవిడి డబ్బుల పంపకం, అధికారుల సహకారం కారణాలంటూనే.. పార్టీ నాయకులు కూడా పోలింగ్ బూత్‌లను, కౌంటింగ్‌ను విడిచి పెట్టి తిరిగారని చురకలంటించారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబు కుప్పంలో పర్యటించడం గమనార్హం. ఘోర ఓటమి తర్వాత చంద్రబాబు కుప్పంలో పర్యటించబోతుండటం చర్చనీయాంశమైంది.

# జనసేనలో ధైర్యాన్ని నింపిన ఫలితాలు

**విజయవాడ, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :** సార్వత్రిక ఎన్నికల్లో చేదు అనుభవాన్ని చూసిన జనసేన..పంచాయితీ ఎన్నికల్లో మాత్రం ఉనికి చాటుకుంది. పంచాయితీలు చాలా తక్కువగానే వచ్చినప్పటికీ ఓట్ల శాతాన్ని లెక్కగడుతోంది. తాము మద్దతు ఇచ్చిన అభ్యర్థులు కొన్ని చోట్ల గెలుపొందడం..పల్లెల్లో పట్టు ఉందని పార్టీ శ్రేణుల్లో ధైర్యం నింపడంతో ఎన్నికల ఫలితాలు జనసేనలో కొత్త జోష్ తీసుకొచ్చాయి. అధికార పార్టీ, ప్రతిపక్ష టీడీపీ ఉన్నప్పటికీ తొలివిడతలో 18, రెండో విడతలో 22, మూడో విడతలో 23 శాతం ఓట్లు వచ్చాయని చెబుతున్నాయి శ్రేణులు ఇక 1500 పైన పంచాయితీల్లో జనసేన రెండో స్థానంలో నిలిచిందంటే తమకు పల్లెల్లో ఓటు బ్యాంకు ఉందనేది గుర్తించాలన్నది వారి మాట . ఒకే ఒక్క ఎమ్మెల్యే ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ ఈ స్థాయిలో బలం పుంజుకున్నామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మొదటి దశలో 1700 పంచాయతీల్లో, రెండో దశలో 1500 పంచాయితీల్లో, మూడో దశలో 1654 పంచాయితీల్లో రెండో స్థానంలో తమ పార్టీ అభ్యర్థులు నిలిచారని లెక్క కడుతున్నారు నేతలు. ఇక జిల్లాల వారీగా చూస్తే ఉభయగోదావరి, విశాఖ, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో జనసేన ప్రభావం చూపగలిగింది. ఇక మరోసారి రాజోలు ప్రజలు జనసేనకు మద్దతు పలికారు. 2019 ఎన్నికల్లో జనసేనను గెలిపించిన స్థానికులు?పంచాయతీ ఎన్నికల్లోనూ 10 స్థానాలు కట్టబెట్టారు. ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ వైసీపీకి మద్దతు పలికినా?జనం మాత్రం జనసేనకే జై కొట్టారు. 10కి పైగా గ్రామాల్లో జనసేన మద్దతుదారులు విజయఢంకా మోగించారు. అన్ని పార్టీలు ఎవరికి వారు లెక్కలు కడుతున్నా? జనసేన మాత్రం ఓట్ల శాతాన్ని తెరపైకి తెస్తోంది. ఇదే ఊపుతో ఇప్పుడు మున్సిపాల్టీ, కార్పొరేషన్ వైపు దృష్టి సారిస్తోంది.

# కృష్ణాజిల్లా టీడీపికి దిక్కెవరు..?



**విజయవాడ, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :** రాష్ట్రంలో కృష్ణా జిల్లా టీడీపీకి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఖచ్చితంగా టీడీపీ ప్రభుత్వంలో ఎప్పుడూ కూడా ఇద్దరు మంత్రులకు ఈ జిల్లాలో ప్రాధాన్యం ఉంటుంది. కీలకమైన దేవినేని ఉమా.. కొల్లు రవీంద్ర, బోడే ప్రసాద్, కొనకళ్ల నారాయణ, బచ్చుల అర్జునుడు, కేశినేని నాని, గద్దె రామ్మోహన్, బుద్దా వెంకన్న, మండలి బుద్ధ ప్రసాద్, కాగిత వెంకట్రావు, బోండా ఉమా వంటి కీలక నాయకులు ఉన్నారు. కృష్ణా జిల్లా పార్టీకి ఎప్పుడూ కంచుకోటగానే ఉంటోంది. 2009లో ప్రజారాజ్యం, ఓ వైపు వైఎస్ ప్రభంజనం ఉన్నా కూడా జిల్లాలో ఈ రెండు పార్టీలకు చెక్ పెట్టి టీడీపీ సత్తా చాటింది. ఇక 2014లోనూ ఆ పార్టీ స్థానిక సంస్థల నుంచి అసెంబ్లీ వరకు తిరుగులేని సత్తా చాటింది. ఇక గత ఎన్నికల్లో మాత్రం చతికిల పడక తప్పలేదు. ఇతర జిల్లాల్లో మాదిరిగా.. పార్టీ ఓడిపోయినా.. నాయకులు మాత్రం సైలెంట్ కాలేదు. పార్టీ తరపున వాయిస్ వినిపిస్తున్నారు. దీంతో పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గట్టి పోటీ ఇస్తుందని అధినేత చంద్రబాబు బాగానే ఆశలు పెట్టుకు న్నారు. మరీ ముఖ్యంగా ఏకగ్రీవాలపైనా ఆశలు పెట్టుకున్నారు. అయితే.. అనూహ్యంగా ఏకగ్రీవాల్లో వైసీపీయే పై చేయి సాధించింది. పంచాయతీ తొలి దశ ఎన్నికల్లో అయినా టీడీపీ ఖచ్చితంగా మెజార్టీ పంచాయతీలు కైవసం చేసుకుంటుందనే అందరూ అనుకున్నారు. తొలిదశ ఫలితాలు వచ్చిన తర్వాత.. మాత్రం టీడీపీ పరిస్థితి డోలాయమానంలో పడింది. ఫలితాలు రాకముందు వరకు.. కూడా.. నాయకులు భారీ ఎత్తున స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే.. ఫలితాలు వచ్చిన తర్వాత మాత్రం.. కీలక నేతలు.. దేవినేని, వర్ల, బుద్దా వెంకన్న వంటివారు సైలెంట్ అయ్యారు. ఇక, క్కడి తొలి దశ ఫలితాలు చూస్తే.. జిల్లాలో మొత్తం 234 పంచాయతీలకు తొలి దశ ఎన్నికలు జరిగాయి. వీటిలో వైసీపీ 168 చోట్ల విజయం సాధించింది. ఇక, టీడీపీ కేవలం 35 స్థానాలను మాత్రం నిలబెట్టుకుంది. ఇతరులు.. 8 దక్కించుకున్నారు. దీంతో టీడీపీ నేతల నోళ్లు మూగబోయాయి. ఇక, జిల్లాలోని కీలకమైన నియోజకవర్గాల పరంగా చూస్తే.. మాజీ మంత్రి దేవినేని ఉమా పరిధిలోని మైలవరం పరిధిలో నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మైలవరం మండలంలో 13 పంచాయతీలకు గాను ఒక్కచోట కూడా టీడీపీ మద్దతు దారులను గెలిపించుకోలేక పోయింది. నియోజకవర్గానికి గుండెకాయ లాంటి ఇబ్రహీంపట్నం మేజర్ పంచాయతీని ఏకంగా కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఇక ఇదే నియోజకవర్గంలోని జి. కొండూరు మండలంలో 23 పంచాయతీలకు 20 వైసీపీ ఖాతాలో పడగా.. టీడీపీ రెండే రెండు స్థానాలతో సరిపెట్టకుంది. ఉమాను ప్రత్యేకంగా టార్గెట్ చేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ అస్సలు టీడీపీకి సింగిల్ సర్పంచ్ సీటు కూడా ఇవ్వలేదు. కేపీ చాలా కసితో పనిచేశారు. జగ్గయ్యపేటలో 16 పంచాయతీలు ఉంటే 5 మాత్రమే టీడీపీకి లభించాయి. ఇక టీడీపీకి దశాబ్దాలుగా కంచుకోటగా ఉంటోన్న నందిగామ మండలంలో మొత్తం 23 పంచాయతీలు ఉంటే.. కేవలం 3 చోట్ల మాత్రమే.. టీడీపీ దక్కించుకుంది. ఈ నియోజకవర్గంలో వీరులపాడు మండలంలో వైసీపీ జోరు ముందు టీడీపీ కుదేలైంది. ఇక నియోజకవర్గం మొత్తం మీద 54 చోట్ల వైసీపీ సర్పంచ్‌లు గెలిస్తే? టీడీపీ మద్దతుదారులు కేవలం 15 సర్పంచ్ స్థానాలతో సరిపెట్టుకున్నారు. ఎన్నికలకు ముందు వరకు రంకెలు వేసిన బుద్ధా వెంకన్న, దేవినేని ఉమా లాంటి వాళ్ల గొంతులు ఇప్పుడు మూగబోయాయి. ఏదేమైనా స్థానిక ఫలితాలు కృష్ణా టీడీపీలో కీలక నేతలకు మైండ్ బ్లాక్ అయ్యేలా చేశాయి. మిగిలిన దశ ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో అయిన పార్టీ పరువు నిలుస్తుందో ? లేదో ? చూడాలి.

మంగళగిరిలోనూ అంతేనా

స్థానిక సంస్థల ఎన్నికలకు, సాధారణ ఎన్నికలకు తేడా ఉంటుంది. దానిని ఎవరూ కాదనలేరు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రజలు రాష్ట్ర పరిస్థితిని చూసి ఓటేస్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం అభ్యర్థిని చూసి ఓటేస్తారు. పార్టీ రహితంగా జరుగుతున్న ఎన్నికలే అయినా మద్దతుదారులంటూ అన్ని పార్టీలూ తమ విజయాలను క్లెయిం చేసుకుంటాయి. అందులోనూ తప్పులేదు. కానీ సాధారణ ఎన్నికల్లో పట్టు ఉండాలంటే గ్రామస్థాయిలో బలం ఉండాలి. అందుకే ఏపీలో పంచాయతీ ఎన్నికలు అంత ప్రతిష్టాత్మకంగా అన్ని పార్టీలూ తీసుకున్నాయి. ఇక నారా లోకేష్ ప్రాతినిధ్యం వహించే మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ నారా లోకేష్‌ను ఇక్కడి ప్రజలు ఓడించారు. అయినా రాజధాని అమరావతి అంశం తనకు వచ్చే ఎన్నికల్లో కలసి వస్తుందని నారా లోకేష్ భావిస్తూ వస్తున్నారు. అందుకే మరోసారి మంగళగిరిలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నారా లోకేష్ రెడీ అవుతున్నారని ప్రచారం కూడా పార్టీలో నడుస్తుంది. అయితే ఇటీవల జరిగిన తొలి దశ పంచాయతీ ఎన్నికల్లో మంగళగిరిలో నారాలోకేష్ కు మళ్లీ దెబ్బపడింది. మంగళగిరి నియోజకవర్గం పరిధిలోని 18 పంచాయతీలకు తొలిదశలో ఎన్నికలు జరగ్గా అందులో 14 చోట్ల వైసీపీ మద్దతుదారులు గెలవడం విశేషం. టీడీపీ కేవలం నాలుగు చోట్ల మాత్రమే విజయం సాధించింది. ఈ ఫలితాలు నారా లోకేష్ కు వ్యక్తిగతంగా ఎదురుదెబ్బేనని పార్టీ నేతలు సయితం అంగీకరిస్తున్నారు. మంగళగిరికి ఇన్ ఛార్జిగా నారా లోకేష్ వ్యవహరిస్తున్నారు. తాను ఇన్ ఛార్జిగా ఉన్న నియోజకవర్గంలోనే అభ్యర్థులను గెలిపించుకోలేక పోతే పార్టీ అగ్రనేత గా మిగిలిన వారిని ఎలా ప్రశ్నిస్తారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అమరావతి రాజధాని ప్రభావం ఉంటుందని భావించి నారా లోకేష్ పంచాయతీ ఎన్నికలను లైట్ గా తీసుకున్నారని, అందుకే ఇటువైపు కూడా తొంగి చూడలేదంటున్నారు. మరోసారి మంగళగిరిలో నారా లోకేష్ పోటీ చేయాలనుకుంటే ఆ నియోజకవర్గంపై ఆయన దృష్టి పెట్టక తప్పదంటున్నారు. లేకుంటే మరోసారి పాత ఫలితాలే రిపీట్ అయ్యే అవకాశాలున్నాయి.

# అచ్చెన్నా...అచ్చా దిన్ ఎప్పుడు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :** తెలుగుదేశం మూల పురుషుడు చంద్రబాబే రాజకీయంగా ఫల్టీలు కొడుతున్న కార్యక్షేత్రంలో అచ్చెన్నలు, బుచ్చెన్నలు ఎక్కడ నిలబడతారు. అందుకే పంచాయతీ ఎన్నికలతోనే ఏపీ కొత్త టీడీపీ ప్రెసిడెంట్ అచ్చెన్నాయుడుకు పార్టీలో పంచాయతీ మొదలైందని అంటున్నారు. విజయదశమి శుభదినాన కొత్త పదవిని అప్పగించి అచ్చెన్నాయుడుకు కిరీటం నెత్తిన పెట్టిన చంద్రబాబు ఆయన నుంచి చాలానే ఆశించారు. ఏపీ మొత్తాన్ని కదిలించకపోయినా ఉత్తరాంధ్రా జిల్లాల వరకైనా సైకిల్ జోరు చేస్తే చాలు అనుకున్నారు. కానీ ఉత్తరాంధ్రాలో మాత్రం పసుపు శిబిరంలో పరవశాన్ని అచ్చెన్న తేలేకపోతున్నారుఇక 2019 ఎన్నికల వరకూ టీడీపీ వైపే ఉన్న ఉత్తరాంధ్రా జిల్లాల ప్రజానీకం ఒక్కసారిగా ఫ్లేట్ ఫిరాయించేశారు. ఫ్యాన్ నీడన చేరిపోయారు. దాంతో మొత్తం 34 అసెంబ్లీ సీట్లకు గానూ ఆరంటే ఆరు మాత్రమే టీడీపీకి దక్కాయి. ఇక తాజాగా పంచాయతీ పోరు చూసినా అలాగే సీన్ కనిపిస్తోంది. వైసీపీ మీద మోజు తీరలేదు అన్నట్లుగానే జనం తీర్పు ఉంది. మరో వైపు వైసీపీ జెండాను వీడేది లేదన్నట్లుగా కూడా జనం చెబుతున్న సందేశమూ అర్ధమవుతోంది. అచ్చెన్నాయుడు ప్రాభవం అంతా తన సొంత గ్రామం నిమ్మాడ వరకే పరిమితం అంటున్నారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి నియోజకవర్గంలో టెక్కలి పంచాయతీ వైసీపీకి జై కొట్టి ఏకగ్రీవంగా జెండా ఎత్తేసింది. మరో వైపు టెక్కలిలో వైసీపీ బలమైన రాజకీయ ప్రత్యర్ధిగా మారుతోంది. ఇక శ్రీకాకుళం పంచాయతీ పోరులో కూడా ఫ్యాన్ గిర్రున తిరిగింది. సైకిల్ కి ఆ మేరకు బ్రేకులు పడిపోయాయి. మొత్తానికి నిమ్మాడలో నాలుగు దశాబ్దల తరువాత ఎన్నికలు జరిగితే గెలిచామన్న సంబరం తప్పించి అచ్చెన్నకు పెద్దగా తృప్తి కలిగించింది ఏదీ లేదు అంటున్నారు. మరో వైపు విజయనగరం జిల్లాలో 2019 నాటి క్లీన్ స్వీప్ రిజల్ట్ ని వైసీపీ కంటిన్యూ చేస్తోంది. గత ఇరవై నెలలలో టీడీపీ ఇంకా దిగజారింది. మరిన్ని గ్రూపులు, వర్గ పోరులా ఆ పార్టీ ఇబ్బందులు పడుతోంది. పంచయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాల్లోనూ ఈ జిల్లా ముందుండి వైసీపీ సైడ్ తీసుకోవడంతో టీడీపీ పెద్దలకు ఏం చేయాలో పాలుపోవడంలేదు అంటున్నారు. ఇక విశాఖలోనూ సీన్ సేమ్ అన్నట్లుగానే కనిపిస్తోంది. మరో వైపు అచ్చెన్నాయుడు ఇలా అరెస్టులు బెయిల్ మీద రావడాలతోనే పుణ్య కాలం టోటల్ గా సరిపోతోంది అన్న సెటైర్లు కూడా సొంత పార్టీలో ఉన్నాయి. అచ్చెన్నాయుడు ఏలుబడిలో తెలుగుదేశానికి అచ్చే దిన్ ఎపుడు అన్నది మాత్రం తమ్ముళ్లకు అర్ధం కావడంలేదు. ఉత్తరాంధ్రాలో పెద్ద బీసీ అయిన అచ్చెన్నకు పట్టం కట్టాం కాబట్టి మొత్తమంతా మన వైపే అని చంద్రబాబు అనుకున్నట్లుగా కథ సాగడంలేదు. బీసీలు చైతన్యవంతులవుతున్నారు. రాజకీయంగా వారు అన్నీ చూస్తున్నారు. మరో వైపు వైసీపీ కూడా వారిని ఆకట్టుకునేలా వ్యూహాలు రచిస్తోంది.

# ముళ్లపూడికి మళ్లీ నిరాశే

**ఏలూరు, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :** పశ్చిమగోదావరి జిల్లాలో టీడీపీకి రెండు దశాబ్దాలకు పైగా దిక్కూ దివాణం లేని నియోజకవర్గాల్లో ఒకటిగా తాడేపల్లిగూడెం ఉంది. ఈ నియోజకవర్గంలో గత కొంత కాలంగా పార్టీని నడిపించే నాథుడు లేకపోవడంతో ఎట్టకేలకు స్థానిక ఎన్నికల వేళ చంద్రబాబు కొత్త ఇన్‌చార్జ్‌ను నియమించారు. తాడేపల్లిగూడెం టీడీపీ కొత్త ఇన్‌చార్జ్‌గా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జీ) ని నియమిస్తూ ఆ పార్టీ ఏపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ సీటుపై కొండంత ఆశతో ఉన్న పశ్చిమ జడ్పీమాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజుకు పెద్ద షాకే తగిలినట్టు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో పశ్చిమగోదావరి జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే ముళ్లపూడి బాపిరాజు ఓ వెలుగు వెలిగారు. పశ్చిమ జడ్పీచైర్మన్ గా ముళ్లపూడి బాపిరాజు చూపించిన దూకుడు రాష్ట్ర పార్టీలోనే కాకుండా.. రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశమైంది. 2009 ఎన్నికల్లో తక్కువ వయస్సులోనే తాడేపల్లిగూడెం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన బాపిరాజు గణనీయమైన ఓట్లు సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. 2009 ? 2014 మధ్య ఐదేళ్లలో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఇటు గూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గాను, అటు సొంత నియోజకవర్గం నల్లజర్లలోనూ ఎక్కడా వెనక్కు తగ్గలేదు. 2014 ఎన్నికల్లో ముళ్లపూడి బాపిరాజు ఇన్‌చార్జ్ హోదాలో సహజంగానే తాడేపల్లిగూడెం సీటు ఆశించారు. నాడు బీజేపీతో పొత్తులో సీటు త్యాగం చేసిన బాపిరాజుకు చంద్రబాబు పశ్చిమ జడ్పీచైర్మన్ పదవి ఇచ్చారు. జిల్లాలో ఎంతో మంది మహామహులు పెద్ద వయస్సులో చేపట్టిన ఈ పదవి బాపిరాజుకు అతి చిన్న వయస్సులోనే దక్కింది. బాపిరాజుకు ఇతరత్రా ఆరోపణలు లేకపోయినా మెట్ట ప్రాంతంలో? ముఖ్యంగా రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో తన వర్గాన్ని ఎంకరేజ్ చేస్తూ ఎమ్మెల్యేలకు ఇబ్బంది కలిగించారన్న అపవాదు ఎదుర్కొన్నారు. అటు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మాజీ మంత్రి మాణిక్యాలరావుతో నిత్యం ముళ్లపూడి బాపిరాజు ఏదో ఒక గొడవ పెట్టుకుంటూనే ఉండేవారు. ఇక ఎన్నికలకు ముందు పదవి ఉండగా హడావిడి చేసిన ఆయన ఆ తర్వాత చాలా వరకు సైలెంట్ అయిపోయారు. బాపిరాజు సొంత నియోజకవర్గం అయిన గోపాలపురంలో కూడా టీడీపీ 37 వేల ఓట్ల తేడాతో ఘోరంగా ఓడిపోయింది. ఎన్నికల తర్వాత పార్టీని కూడా ఆయన పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. అటు తాడేపల్లిగూడెంలో పార్టీ దీనస్థితిలో ఉన్నా ఆయన దృష్టి పెట్టిందీ లేదు. ఆయన ఎక్కువుగా విజయవాడలోనే నివాసం ఉంటోన్న పరిస్థితి. ఎన్నోసార్లు దూకుడు తగ్గించుకోవాలని బాబు డైరెక్టుగా చెప్పిన మాటలను కూడా ముళ్లపూడి బాపిరాజు పెడచెవిన పెడుతూ వచ్చారు. ఇటీవల పార్టీ పదవుల్లోనూ ఏదో ఒక పదవి కట్టబెట్టేసి సరిపెట్టేశారు. ఇక సామాజిక సమీకరణలు కూడా బాపిరాజుకు గూడెం ఇన్‌చార్జ్ పదవి ఇవ్వడానికి ప్రధాన అడ్డంకిగా మారాయి. ఈ క్రమంలోనే బాపిరాజుకు గూడెం పార్టీ పగ్గాలు దక్కలేదు. రాజకీయంగా ఎలాంటి గ్రౌండ్ ( తనకంటూ ఓ నియోజకవర్గం) లేని ఆయన ఇప్పుడు పార్టీ కోసం యథావిధిగా కష్టపడతారా ? లేదా ? ఎలాంటి అడుగులు వేస్తారన్నది చూడాలి.

# రెడ్డమ్మ క్లీన్ స్వీప్ చేసేసిందే

**తిరుపతి, ఫిబ్రవరి 23, (ప్రజాపాలన) :** రోజా వైసీపీలో ఫైర్ బ్రాండ్ నేత. రోజా మాటల మనిషే కాదు. చేతల మనిషి కూడా. ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీపై రోజా ఎలా విరుచుకుపడతారో? అదే తరహాలో ఎన్నికలంటే ఆమె తన వారిని గెలిపించుకునేందుకు శ్రమిస్తారు. అన్నింటిని పక్కన పెట్టి ఎన్నికలపైనే దృష్టి పెడతారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో నగరి నియోజకవర్గంలో రోజా తన పట్టు ఏమాత్రం తగ్గలేదని మరోసారి నిరూపించుకున్నారు. ఆర్కే రోజాకు అసలు మంత్రి పదవి దక్కాల్సి ఉంది. అయితే సామాజిక సమీకరణాలు. జిల్లాలో పరిస్థితుల కారణంగా రోజాకు మంత్రి పదవి దక్కలేదు. అయినా ఆమెలో ఉన్న అసంతృప్తిని గ్రహించి జగన్ ఏపీఐఐసీ ఛైర్మన్ పదవిని వెంటనే ఇచ్చారు. క్యాబినెట్ హోదాగల ఈ పదవిలో గత ఏడాదిన్నరగా పనిచేస్తున్నారు. రోజా టార్గెట్ మంత్రిపదవే. అయితే అది అనుకున్నంత ఈజీ కాదన్నది ఆమెకు తెలియంది కాదు. ఇటీవల నగరి నియోజకవర్గంలో ఆర్కే రోజాకు సొంత పార్టీలోనే శత్రువులు ఎక్కువయ్యారు. ఆమెకు పొగ బెట్టే ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా ఇద్దరు మంత్రులు రోజాను కట్టడి చేసేందుకు అన్ని రకాలగా పనిచేస్తున్నారు. కానీ రోజా లో మాత్రం ఇంకా కసి పెరిగిందే కాని ఏమాత్రం తగ్గలేదు. పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి ఆమె నగరి నియోజకవర్గానికే పరిమితమయ్యారు. అధికారిక, ప్రయివేటు కార్యక్రమాలను కూడా రద్దు చేసుకుని పంచాయతీ ఎన్నికలపైనే దృష్టి పెట్టారు. ఫలితంగా తొలి విడత లోనే 22 పంచాయతీలను ఆర్కే రోజా ఏకగ్రీవం చేసుకోగలిగారు. నగరి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 87 పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో వైసీపీ 64 ను గెలుచుకుంది. టీడీపీని 18 కే ఆర్కే రోజా పరిమితం చేయగలిగారు. ఇలా నగరి నియోజకవర్గంలో ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా తన పట్టు ఏమాత్రం తగ్గలేదని ఆర్కే రోజా నిరూపించుకున్నారు. ఇక మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే పంథా కొనసాగిస్తారంటున్నారు. మొత్తం మీద రోజా పట్టుబడితే వదలరంటారు. ఎన్నికల ఫలితాలు కూడా ఆమె పట్టుదలను నిరూపించాయి.

# బడా నిర్మాత కోరిక బాలయ్య తీరుస్తాడా..?



సినీ ఇండస్ట్రీలో నిర్మాతల పాత్ర ఎంత ఉంటుందో అందరికి తెలిసిందే. నిర్మాత తర్వాతే అందరికి క్రెడిట్ లభిస్తుంది. అయితే గొప్పగొప్ప నిర్మించిన నిర్మాతలకు కూడా చాలా డ్రీమ్స్ ఉంటాయి. ఓ నిర్మాత కావచ్చు లేదా దర్శకుడు కావచ్చు.. ఎంత డబ్బు ఉన్నా అనుకున్న సినిమాలు తీయలేక పోయాననే బాధ అందరిలోనూ ఉంటుంది. అది బడా ప్రొడ్యూసర్ అయినా అప్కమింగ్ ప్రొడ్యూసర్స్ అయినా బయటికి చెప్పకపోవచ్చు కానీ ఏదొక రోజు బయటపెట్టక తప్పదు. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీ నుండి దాదా సాహెబ్ అవార్డు అందుకున్న గొప్ప నిర్మాత డి.రామానాయుడు. సురేష్ ప్రొడక్షన్స్ అధినేతగా ఆయన ఎన్నో విజయవంతమైన సినిమాలను రూపొందించారు. అలాగే ఇండియాలోని అన్ని భాషలలో సినిమాలు నిర్మించి ఆయన కోరిక నెరవేర్చుకున్నారు. అయితే ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ ప్రొడ్యూసర్‌గా పాపులర్ అయ్యాడు దిల్ రాజు. ఫ్యామిలీ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకొని దిల్ రాజు సినిమాలను నిర్మిస్తుంటాడు. అలాగే మొదటి నుండి ఫ్యామిలీ ప్రేక్షకుల మన్ననలు పొందుతూ ఇప్పుడు టాలీవుడ్ లో బడా నిర్మాతగా కొన సాగుతున్నాడు. అయితే టాలీవుడ్ ఇండస్ట్రీలోని అందరు హీరోలతో దిల్ రాజు సినిమాలు నిర్మించాడట. కానీ ఇప్పటికి ఆయనకు తీరని కోరిక ఏంటంటే.. ఓ బడా హీరోతో ఒక్క సినిమా కూడా చేయకపోవడమే. అవును టాలీవుడ్ హీరో లందరితో సినిమాలు చేసిన దిల్ రాజు.. నటసింహం నందమూరి బాలకృష్ణతో ఒక్క సినిమా కూడా చేయలేదు. బాలయ్యతో సినిమా చేయడమే ఆయన చిరకాల కోరిక అంటూ మనసులో మాట బయట పెట్టినట్లు వార్తలు వైరల్ అవుతు న్నాయి. కేవలం బాలకృష్ణ అక్కినేని అఖిల్‌లతో దిల్ రాజు సినిమాలు చేయలేదట. అయితే ప్రస్తుతం అఖిల్ రెండు సినిమాలతో బిజీగా ఉండటం తో బాలయ్యతో నెక్ట్స్ సినిమా చేయాలనే తపనతో ఉన్నాడట. బాలయ్య – అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు ప్లాన్ చేయను న్నట్లు తెలుస్తుంది. చూడాలి మరి దిల్ రాజు కోరిక ఎప్పుడు ఫుల్ ఫిల్ అవుతుందో!

# చెర్రీ రిక్వెస్ట్‌తో 'ఆర్.ఆర్.ఆర్' షూట్ మరో నెల పొడిగిస్తున్నారా..?




యంగ్ టైగర్ ఎన్టీఆర్ – మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోలుగా దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న భారీ మల్టీస్టారర్ 'ఆర్.ఆర్.ఆర్'. అనేక వాయిదాల తర్వాత చివరకు ఈ చిత్రాన్ని దసరా కానుకగా అక్టోబర్ 13న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. రిలీజ్ డేట్‌ని దృష్టిలో పెట్టుకుని దానికి తగ్గట్టే వర్క్ చేస్తున్న రాజమౌళి అండ్ టీమ్.. టాకీ పార్ట్ మొత్తం మార్చి ఎండింగ్ కి కంప్లీట్ చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నారని తెలుస్తోంది. అయితే ఇప్పుడు చరణ్ రిక్వెస్ట్ మేరకు 'ఆర్.ఆర్.ఆర్' షూట్ మరో నెల పొడిగించారని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. రామ్ చరణ్ 'ఆర్.ఆర్.ఆర్' తో పాటు 'ఆచార్య' సినిమాలో కూడా నటిస్తున్న విషయం తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి – డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్ లో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో జరుగుతోంది. ఇందులో చరణ్ కూడా పాల్గొంటున్నాడు. 'ఆచార్య'ని మే 13న రిలీజ్ చేస్తున్నట్లు అనౌన్స్ చేసిన నేపథ్యంలో తన పాత్రకు సంబంధించిన చిత్రీకరణ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని చెర్రీ నిర్ణయించుకున్నారు. అందువల్ల 'ఆర్.ఆర్.ఆర్' షూట్ మరికొన్ని రోజులు ఎక్స్టెండ్ చేయాలని రాజమౌళిని కోరాడట. దీనికి అంగీకరించిన దర్శకుడు ఈ సినిమా షూట్ డెడ్ లైన్ ఏప్రిల్ ఎండింగ్‌కి మార్చుకున్నారని తెలుస్తోంది. 'ఆచార్య' లో షూటింగ్ కంప్లీట్ అవ్వగానే 'ఆర్.ఆర్.ఆర్' లో చరణ్ – అలియా భట్ లపై రెండు సాంగ్స్ ఏప్రిల్ నెలలోనే షూట్ చేస్తారని సమాచారం. కాకపోతే ఎన్టీఆర్ కి సంబంధించిన చిత్రీకరణ మాత్రం వచ్చే నెలలోనే పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి. ఒకవైపు షూటింగ్ జరుపుతూనే మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మరియు గ్రాఫిక్స్ వర్క్ కూడా చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా పాన్ ఇండియా లెవల్ లో రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అజయ్ దేవగన్ – సముద్రఖని – శ్రేయా వంటి స్టార్స్ ఇందులో నటిస్తున్నారు.

# కొరటాలతో మరో సినిమా.. ఎన్టీఆర్ లైనప్ అదిరిపోయిందిగా..!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న 'ఆర్.ఆర్.ఆర్' సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.

దసరా కానుకగా అక్టోబర్ 13న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఈ సినిమాతో దేశ వ్యాప్తంగా క్రేజ్ తెచ్చుకోనున్న తారక్.. దాన్ని నిలబెట్టుకునే విధంగా సినిమాలను లైన్ లో పెడుతున్నాడు. ఇప్పటికే త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఓ సినిమా కమిట్ అయ్యాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని ఎంటర్టైన్మెంట్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. తారక్ 'ఆర్.ఆర్.ఆర్' షూట్ కంప్లీట్ చేసిన వెంటనే 'ఎన్టీఆర్30' సినిమాని స్టార్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే క్రమంలో 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ ఓ భారీ యాక్షన్ ఎంటర్టైనర్ చేయనున్నాడు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా లెవల్ లో మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మించనున్నారు.

దీని తర్వాత 'జనతా గ్యారేజ్' వంటి సూపర్ హిట్ ఇచ్చిన కొరటాల శివతో తారక్ మరో సినిమా చేయనున్నాడట.

దీంతో పాటే తన సోదరుడు కళ్యాణ్ రామ్ తో కలిసి ఓ సినిమా ఉంటుందని సమాచారం. ఈ ప్రాజెక్ట్ కి ఇంకా దర్శకుడు డిసైడ్ అవ్వలేదు కానీ ఇది హోమ్ బ్యానర్ లోనే ఉంటుందని టాక్ నడుస్తోంది. ఇదంతా చూసుకుంటే యంగ్ టైగర్ డేట్స్ 2024 వరకు ఖాళీ లేవనే అనుకోవాలి.

# ఫేక్ కలెక్షన్స్ విమర్శలతో 100 కోట్ల పోస్టర్ ని పక్కన పెట్టారా..?



మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్ – కృతిశెట్టి జంటగా తెరకెక్కిన చిత్రం ''ఉప్పెన''. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ – సుకుమార్ రైటింగ్స్ ఈ చిత్రాన్ని రూపొందించాయి. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల మన్ననలను అందుకోవడంతో పాటు మంచి వసూళ్ళు రాబడుతోంది. హీరోహీరోయిన్ల నటన – విజయ్ సేతుపతి – దేవిశ్రీ ప్రసాద్ అందించిన సంగీతం ఈ సినిమాకు ప్లస్ అయ్యాయి. సక్సెస్ కి కారణాలేవైనా నిర్మాతల్లో ఒకరైన సుకుమార్ 'ఉప్పెన' 100 కోట్ల సినిమా అవుతుందని స్టేట్మెంట్ కూడా ఇచ్చాడు. దీనికి తగ్గట్టుగానే ఈ సినిమా ఫస్ట్ వీక్ లోనే 70 కోట్లు వసూలు చేసినట్లు మేకర్స్ అధికారికంగా పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. వాస్తవానికి 'ఉప్పెన' సినిమా ఇప్పటి వరకు థియేటర్స్ నుంచి దాదాపుగా 65 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. అంటే సుమార్ 32 కోట్లు షేర్ రాబట్టినట్లు అవుతుంది. లెక్కలు చూసుకుంటే ఈ సినిమా ఆల్రేడీ లాభాల్లోనే ఉంది.

నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా సుమారు 20 కోట్లు వచ్చినా ఈ సినిమా 50 కోట్లు తెచ్చిపెట్టినట్లేనని చెప్పవచ్చు. ఇకపోతే సక్సెస్ ఫుల్ గా సెకండ్ వీక్ లో అడుగుపెట్టిన ఈ సినిమా వంద కోట్లు కలెక్ట్ చేస్తుందా లేదా అనేది పక్కనపెడితే సుక్కూ స్టేట్మెంట్ తో చిత్ర యూనిట్ 100 కోట్ల పోస్టర్ కూడా రెడీ చేసుకున్నారట. అయితే ఇటీవల కలెక్షన్స్ ఫేక్ చేస్తున్నారనే విమర్శలు రావడంతో 100 కోట్లు పోస్టర్ ని ప్రస్తుతానికి వేయకూడదని మైత్రీ అండ్ టీమ్ నిర్ణయించుకున్నట్లుగా సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

# కేజీఎఫ్-2 తెలుగు రైట్స్.. బాప్ రే అన్ని కోట్లా..?



దేశవ్యాప్తంగా ఇండియన్ ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్న సినిమాల్లో ముందు వరసలో ఉంది 'కేజీఎఫ్-2'. కన్నడ రాకింగ్ స్టార్ యష్ హీరోగా.. దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్ మొదటి పార్ట్ అద్భుతమైన విజయం సాధించింది. దీంతో సెకండ్ పార్ట్ పై ఓ రేంజ్ లో హైప్ క్రియేటయ్యింది. ఈ హైప్ ను క్యాష్ చేసుకునే పనిలో పడ్డారు మేకర్స్. ఎంత ధర నిర్ణయించినా.. కేజీఎఫ్-2ను హాట్ కేకులా అందుకు నేందుకు చూస్తున్నారట పంపిణీ దారులు! దీంతో.. ఈ చిత్ర బిజినెస్ ఆకాశాన్ని తాకుతున్నట్టుగా వార్తలు వింటూనే ఉన్నా. దేశంలోని అన్ని ప్రధాన భాషల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో తెలుగు హక్కులకు కూడా తీవ్ర పోటీ నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని సొంతం చేసుకునేందుకు డిస్ట్రిబ్యూటర్లు ఎంత చెల్లించడానికైనా సిద్ధంగా ఉన్నారనే ప్రచారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఓ ఇంట్రస్టింగ్ న్యూస్ బయటకు వచ్చింది. కన్నడ సినీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ సినిమా తెలుగు హక్కులను దిల్ రాజు సొంతం చేసుకున్నారట. ఇందుకు గానూ రూ.66 కోట్లు చెల్లించినట్టు తెలుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకూ నిజముందో కానీ.. అటు శాండవుల్ ఉడ్ ఇటు టాలీవుడ్ లో మాత్రం న్యూస్ వైరల్ అయ్యింది. తొలి పార్టు ఘనవిజయం ఆ తర్వాత టీజర్ ప్రపంచ రికార్డు నెలకొల్పడం వంటి కారణాలతో కేజీఎఫ్-2పై భారీ అంచనాలు నెలకొన్నాయి. దీంతో.. పంపిణీదారులు కూడా వెనకడాట్లేదు. కాగా.. ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా జూలై 16న గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.

## ఆర్ఆర్ఆర్‌లో అలియా పాత్ర కుదించలేదు..

# రాజమౌళే షూటింగ్‌కు రావొద్దన్నాడట!



దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న ఆర్ఆర్ఆర్‌లో బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో అలియా చరణ్ సరసన నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే.. గడచిన పది రోజులుగా ఆర్ఆర్ఆర్ షూటింగ్ లో అలియా పాల్గొనట్లేదు! దీంతో.. ఓ రూమర్ చక్కర్లు కొడుతోంది. అలియా యాక్టింగ్ పై జక్కన్న అసంతృప్తిగా ఉన్నారని అందువల్ల ఆమె పాత్రను కుదిరించారని ప్రచారం జరుగుతోంది. అయితే.. ఈ ప్రచారాన్ని ఆర్ఆర్ఆర్ వర్గాలు కొట్టిపారేశాయి. ఆ పుకార్లలో ఏ మాత్రం వాస్తవం లేదని తెలిసింది. అనివార్యా కారణాల వల్ల అలియా భట్ డేట్స్ అడ్జస్ట్ చేసుకోవాలని స్వయంగా రాజమౌళి కోరారని సమాచారం. దీంతో.. జక్కన్న కోరిక మేరకు ఆర్ఆర్ఆర్‌కోసం తాను కేటాయించిన డేట్స్ అడ్జస్ట్ చేసుకున్నారట అలియా. దీనికి కారణం ఏమంటే.. కొరటాల శివ 'ఆచార్య'లో రామ్ చరణ్ నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఆ సినిమాలో చెర్రీ పాత్రను మొదట 30 నిమిషాల వరకే అనుకున్నారు. కానీ.. ఆ పాత్ర పరిధిని గంట వరకు పెంచాడట కొరటాల. దీంతో.. చరణ్ ఆచార్య షూట్లో లాక్ అవ్వాల్సి వచ్చింది. దీని కారణంగా.. రాజమౌళి తన చిత్రీకరణను రీషెడ్యూల్ చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందట. రామ్ చరణ్–అలియా భట్ పై రెండు పాటలు షూట్ చేయాల్సి ఉంది. ఇప్పుడు చెర్రీ ఆచార్యలో బిజీగా ఉన్న కారణంగా.. ఏప్రిల్లో చిత్రీకరించాలని నిర్ణయించుకున్నాడట రాజమౌళి. ఈ కారణంగా.. అలియా డేట్స్ ను అడ్జెస్ట్ చేసుకోవాలని జక్కన్న కోరడంతో.. ఓకే చెప్పేసిన అలియా ముంబై వెళ్లిపోయిందట. ఈ లెక్క ప్రకారం ఏప్రిల్ లో తిరిగి హైదరాబాద్కు వస్తారు అలియాభట్. అప్పుడే రామ్ చరణ్ – అలియాభట్ మధ్య వచ్చే సన్నివేశాలు షూట్ చేస్తారు. 'ఆచార్య' మే 14న రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. అందుకే.. ఈ చిత్రాన్ని వేగంగా తెరకెక్కిస్తున్నారు. ఆర్ఆర్ఆర్ అక్టోబర్ 13న రిలీజ్ కానుంది.

# వెంకీతో దృశ్యం 2 లాల్‌తో దృశ్యం 3కి అతడే..!



సూపర్ స్టార్ మోహన్ లాల్ – మీనా ప్రధాన పాత్రలు పోషించిన దృశ్యం మలయాళంలో సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత తెలుగు–తమిళంలోనూ రీమైకై పెద్ద హిట్టు కొట్టింది. తొలి భాగం బ్లాక్ బస్టర్ కొట్టాక దృశ్యం 2 ని ప్రకటించారు. ఇటీవల అమెజాన్ ప్రైమ్ లో దృశ్యం 2 రిలీజై విజయం సాధించింది. పార్ట్ 2ని కూడా జీతూ జోసెఫ్ ఎంతో ఎమోషనల్ డ్రామాతో తెరకెక్కించారని టాక్ వినిపించింది. ఓటీటీలో చక్కని ఆదరణ దక్కించుకుంటోంది. ఆ క్రమంలోనే ఇప్పుడు పార్ట్ 3ని కూడా తెరకెక్కించేందుకు సన్నాహాలు చేయనున్నారు. తొలి రెండు సినిమాల్ని తెరకెక్కించిన జీతూనే ఇప్పుడు పార్ట్ 3కి కూడా దర్శకత్వం వహించనున్నారు. మంచి కాస్టింగ్ ఎంపిక ఉంటుందని ఆయన ప్రకటించారు. ఇప్పటికే విజయం సాధించిన దృశ్యం 2లో నటించేందుకు విక్టరీ వెంకటేష్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా దీనికి కూడా జీతూ జోసెఫ్ దర్శకత్వం వహిస్తారని సమాచారం. ఇరుగు పొరుగు భాషల్లోనూ ప్రపోజల్స్ లో కాస్టింగ్ కుదిరితే రీమేకయ్యే వీలుంది. జార్జ్ కుట్టి తన కుటుంబం కోసం ఎప్పుడూ ప్రమత్తంగానే ఉండాలి. రాబోయే ఆపదను కనిపెట్టి కుటుంబాన్ని కాపాడుకోవాలి!! అన్న ముగింపుతో సీక్వెల్ రక్తి కట్టించింది. అప్పుడే పార్ట్ 3 ఉంటుందని ప్రేక్షకులు అంచనా వేశారు. ఎట్టకేలకు దర్శకుడే మూడో భాగం గురించి ప్రకటించారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com